ఆంధ్రజ్యోతి
16
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం 13 ఆగస్టు 2017







ఎప్పుడొస్తావు బిడ్డా..?

- తల్లిదండ్రులకు, బిడ్డల మధ్య సప్తసముద్రాల దూరం
- ఉపాధి పేరుతో ఇతర ప్రాంతాల్లో 'శాశ్వత నివాసం'
- అంతకంతకూ పెరుగుతున్న 'అగాథం'
- తీరని ఆవేదనలో కూరుకుపోతున్న అమ్మానాన్నలు

ఆనందం వాళ్ల ముఖంలో.. ఆనంద భాష్పాలు వీళ్ల కళ్లలో... బాధ వారి కళ్లల్లో.. దుఃఖం వీరి హృదయంలో.. విజయం వారిది.. విజయనాదం వీరిది.. ఆవేదన వారిది.. కనిపించని ఆక్రందన వీరిది.. బిడ్డల మీద అమ్మానాన్నలకు ఉన్న ప్రేమను ఎంత చెప్పినా తక్కువే. పిల్లలు జన్మించిన నాటి నుంచి వారి శ్వాస, ధ్యాస అన్నీ బిడ్డలపైనే. కాలికి మట్టి అంటకుండా పెంచి పెద్ద చేసి, రెక్కలొచ్చాక పిల్లలకు నచ్చిన తీరాలకు పంపిస్తారు. అయితే.. వెళ్లిన తోవను, పంపించిన తల్లిదండ్రులను గుర్తుంచుకుంటున్న కొద్దిమంది తిరిగొస్తుండగా.. మిగిలినవారు మాత్రం శాశ్వతంగా 'అక్కడే' ఉండిపోతున్నారు... -ఆంధ్రజ్యోతి, ఖమ్మం

సెంటర్‌స్ప్రెడ్‌లో


పనులు సాగుతున్న దృశ్యం

మరో ముందడుగు

- 'సీతారామ' పర్యావరణ సర్వేకు కేంద్రం ఓకే
- త్వరలోనే అనుమతులు మంజూరు
- ఊపందుకోనున్న పనులు

'సీతారామ' నిర్మాణంలో మరో ముందడుగు! ప్రాజెక్టు నిర్మాణంతో పర్యావరణంపై పడే ప్రభావాన్ని అంచనా వేసేందుకు మదింపు సర్వేకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సర్వే నివేదిక ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం అటవీ, పర్యావరణ అనుమతులు జారీ చేస్తుంది. అటవీ, పర్యావరణ అనుమతుల జారీ ప్రక్రియలో భాగంగా ఈ సర్వే నిర్వహించాల్సి ఉంటుందని సమాచారం. కాగా, సర్వేకు కేంద్రం అనుమతించడం ప్రాజెక్టు నిర్మాణానికి సానుకూలాంశంగా అధికారులు భావిస్తున్నారు.

16

-అశ్వాపురం

సర్కారు భూమి.. అయితేనేమీ?

- క్రమబద్ధీకరణ పేరుతో ప్రభుత్వ స్థలానికి పట్టాలు
- ఓ విశ్రాంత ఉద్యోగి భార్యకు కట్టబెట్టిన వైనం
- విలువ రూ.కోట్లల్లోనే..
- చేతులు మారిన రూ.లక్షలు
- చక్రం తిప్పిన తహసీల్దార్
- చర్యలకు పట్టణ వాసుల డిమాండ్

ఆంధ్రజ్యోతి నిఘా


క్రమబద్ధీకరణ పేరుతో పట్టా జారీ చేసిన స్థలం ఇదే

అశ్వారావుపేట పట్టణం.. స్టేట్ హైవే పక్కన.. సర్వే నెం.1,165.. 310 గజాల ప్రభుత్వ స్థలం. ధర రూ.కోట్లల్లోనే ఉంటుంది. ఇంతటి విలువైన భూమిని క్రమబద్ధీకరణ జీవోను అడ్డం పెట్టుకొని రెవెన్యూ సిబ్బంది ఓ విశ్రాంత ఉద్యోగికి కట్టబెటారు. ఈ వ్యవహారంలో గతంలో ఇక్కడి పని చేసిన ఓ తహసీల్దార్ చక్రం తిప్పారని సమాచారం. ఇందుకు రూ.లక్షలను ప్రతి'ఫలం' స్వీకరించారనే ఆరోపణలున్నాయి. క్రమబద్ధీకరించిన స్థలాన్ని గతంలో పశుసంవర్ధక శాఖకు కేటాయించారు. దీనిపై ఆ శాఖ ఏడీ ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

-అశ్వారావుపేట/అశ్వారావుపేటటౌన్

11

భక్తాద్రి

వరుస సెలవులతో రామాలయానికి భారీగా భక్తుల రాక


ఆలయంలో భక్తుల రద్దీ

16

శిఖం.. అన్యాక్రాంతం

- 150 ఎకరాలు ఆక్రమణ
- దర్జాగా పంటల సాగు
- చేష్టలుడిగి చూస్తున్న రెవెన్యూ అధికారులు
- కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు.. చర్యలకు వినతి

11


సింగభూపాలెం చెరువు శిఖంలో వరి సాగు చేసిన దృశ్యం

సోదరుడి మరణం కలచివేసింది

లింగా వెంకటేశ్వర్లు,
కళాశాల ప్రిన్సిపాల్, దుమ్ముగూడెం



ఇంటర్వ్యూ Interview

మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను అంచెలంచెలుగా ఎదిగానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లింగా వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం, శివాయిగూడెం తన స్వగ్రామమని చెప్పారు. తనకు జీవితంలో అత్యంత సంతోషకరమైన విషయం ప్రిన్సిపాల్‌గా పదోన్నతి కాగా.. బాధాకరమైంది తన సోదరుడి ఆకస్మిక మరణమని వివరించారు. సతీమణి సంధ్యారాణి. ఒక కుమారుడు బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నట్లు వివరించారు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు.

దుమ్ముగూడెం

సైకిల్‌పై పదికిలోమీటర్లు

ఖమ్మం జిల్లాలోనే పీజీ వరకు చదివా. చిన్నతనం నుంచీ పుస్తకం పట్టుకుంటే టాపిక్ ఎకబిగిన చదివేవాణ్ని. ఒకటి నుంచి నాలుగు శివాయిగూడెంలో, ఐదు నుంచి ఏడు వరకు కోయచలక, ఎనిమిది నుంచి పది వరకు రఘునాథపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో చదివా. ఖమ్మం శాంతినగర్‌లో ఇంటర్, ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ పూర్తిచేశాను. డిగ్రీ మూడేళ్లు పదికిలోమీర్లు రోజూ సైకిలుపై వెళ్లి చదివేవాడిని. ఫీజులు అదనంగా చెల్లించకుండా చదివి ఉద్యోగం సాధించాను.

1995లో ఉద్యోగం సాధించా

డీఎస్సీ 1994లో స్కూల్ అసిస్టెంటుగా ప్రభుత్వోద్యోగం సాధించాను. 2001లో జూనియర్ లెక్చరరుగా పదోన్నతి వచ్చింది. 2017లో దుమ్ముగూడెం కళాశాల ప్రిన్సిపాల్‌గా మరో మెట్టు ఎక్కాను. పదోతరగతి చదివే సమయంలో జూనియర్ లెక్చరరు రాయల ఆదినారాయణను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివాను.

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన బోధన

ప్రభుత్వ విద్యారంగంలో బోధించే వారంతా విపరీతమైన పోటీ పరీక్షలకు తట్టుకొని ఎంపికైన వారు. ప్రైవేటుతో పోలిస్తే ప్రభుత్వ విద్య ఎంతో మెరుగ్గా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలికసదుపాయాల కల్పన కూడా పెరిగింది. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ విద్యవైపు ప్రోత్సహించాలని అన్నారు.

కలుపుతీత నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు
హాస్టల్ ఉన్న విద్యా సంస్థకే ప్రాధాన్యం..
తల్లిదండ్రులు కూలీలు.. కొడుకు సీఈ..
యువతకు స్ఫూర్తి బాలరాజు

మట్టిలో మాణిక్యం



వారంలో మూడు రోజులు బడికి, మరో నాలుగు రోజులు పనికి.. అక్కడ చదువులో ముందుంటూనే.. పొలాల్లో కలుపు తీయడానికి, వరి కోతలకు, చిన్నా చితక కూలి పనులకు వెళ్లాడో చిన్నారి. ఒక సందర్భంలో చదువు మాట పక్కనపెట్టి... భోజనం లభిస్తే చాలు ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధపడ్డాడు. ఒంటిపై ఉన్న చొక్కా, నిక్కరు .. అది తప్పితే ఇంట్లో మరొకటే ఉండేది. అయినా నిండైన ఆత్మవిశ్వాసంతో తన భవితను బంగారుమయం చేసుకున్నాడు బాలరాజు. అంచెలంచెలుగా ఎదిగి థర్మల్ పవర్ స్టేషన్‌కు చీఫ్ ఇంజనీర్‌గా ఎదిగారు. ఆ విజయగాథ మీకోసం...

కొత్తగూడెం అర్బన్

కలుపు తీస్తే... రోజుకు రూపాయి

చదువుకునే రోజుల్లో సెలవులకు ఇంటికి వస్తే తల్లిదండ్రులతోపాటు తాను కూలీ పనులకు పోయేవారు బాలరాజు. ఐదో తరగతి చదువుతున్నపుడు ఒక రోజు సెలవు ఇస్తే.. రోజుకు ఒక రూపాయి కూలీ కోసం పొలంలో కలుపు కోసం వెళ్లే వాడినని తెలిపారు. తల్లిదండ్రులు పడే శ్రమను చిన్నతనంలోనే గుర్తించిన బాలరాజుకు అప్పుడే రూపాయి విలువ తెలుసుకున్నారు. తమతో కూడా పిల్లవాడు కూలీకి రావడం తన తల్లిదండ్రులకు కొంత వరకు మానసికంగా ఇబ్బంది పెట్టేదని, అయినా ఖాళీగా ఉండి తానేమి చేస్తానని తల్లిదండ్రులకు నచ్చజెప్పి కూలీకి వెళ్లినట్టు ఆయన తెలిపారు.

బాల్య దశ నుంచే హాస్టల్ కోసం ఆరాటం :

చదుకోవాలనే ఆసక్తిని ఆకలి అణచివేసేదని, చదువంతా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఉండే పూర్తిచేశానని సీఈ బాలరాజు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర పరిధిలోని స్వగ్రామం మీనవోలు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడో తరగతి వరకు చదువుకున్నారు. ఎనిమిదో తరగతి కోసం బనిగండ్లపాడు హాస్టల్‌లో చేరారు. అక్కడ ఇంటర్ వరకు ప్రభుత్వ హాస్టల్‌లో చదువుకున్నారు. రెండు పూటల భోజనం దొరికితే ఇంకేముంది, ఇక చదువుల్లో తిరుగు లేదు. 1980-81లో బీఎస్సీలో డిగ్రీలో చేరారు.

అంచెలంచెలుగా చీఫ్ ఇంజనీర్‌గా ..

కేటీపీఎస్ పాల్వంచ విద్యుత్ శాఖలో జూనియర్ ఇంజనీరింగ్ నుంచి ఏఈగా, ఆ తర్వాత డీఈగా పదోన్నతి లభించింది. కేటీపీఎస్‌లో సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్‌గా పదోన్నతి లభించింది. ఆ తర్వాత 1994-97 మధ్య ట్రాన్స్‌కోకు బదిలీ అయి, ఆపరేషన్ విభాగంలో కుక్కునూరు, వేలేరుపాడు, బూర్గంపాడు తదితర ప్రాంతాల్లో పనిచేశారు. 1997నుంచి తిరిగి కేటీపీఎస్ పాల్వంచలో పని చేశారు. 2010లో బాలరాజుకు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదోన్నతిపై హైదరాబాద్‌కు వెళ్లి అనతి కాలంలోనే తిరిగి కేటీపీఎస్‌కు బదిలీ అయ్యారు. 2017 జూలైలో చీఫ్ ఇంజనీర్‌గా పదోన్నతి పొంది మణుగూరు థర్మల్ పవర్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ప్రస్తుతం మణుగూరు సీఈగా బాలరాజు పని చేస్తున్నారు.

ఓయూలో బీటెక్..

1982లో ఇంజనీరింగ్ సీటు జేఎన్‌టీయూ, ఓయూల్లో వచ్చింది. భోజన సదుపాయంతో పాటు తక్కువ ఫీజు కారణంగా ఓయూలో చేరారు. జేఎన్‌టీ యూసీలో ఫీజు రూ.366లు ఉంటే ఉస్మానియాలో రూ.136లు మాత్రమే. ఫీజు తక్కువ, హాస్టల్ సౌకర్యం రెండును బాలరాజు ఎంపిక చేసుకున్నారు. 1985లో బీఈ ఎలక్ట్రికల్ కోర్సు పూర్తి చేసిన బాలరాజుకు 1987లో విద్యుత్ శాఖలో జూనియర్ ఇంజనీర్‌గా ఉద్యోగం లభించింది.



బాలరాజును సన్మానిస్తున్న తోటి అధికారులు

ఇంటిల్లిపాదీ కష్టించేవారు...

ఖమ్మం జిల్లా మధిర పరిధిలోని మీనవోలు గ్రామంలో బాలరాజు జన్మించారు. తల్లిదండ్రులు వీరమ్మ, వెంకయ్య ఇద్దరు కూలీ పనులు చేసేవారు. ఇద్దరు అన్నయ్యలు, ఇద్దరు అక్కలు. ఇంట్లో చిన్నవాడు బాలరాజు. అన్నయ్యలు ఎంతో కొంత చదువుకుని ఒకరు ఆర్టీసీలో డ్రైవర్‌గాను, మరొకరు ఆర్మ్‌డ్ ఫోర్సులో చేరారు.

ఉన్నత చదువుల్లో పిల్లలు..

తాను పడ్డ కష్టం తన పిల్లలకు మార్గదర్శకం కావాలనే ఉద్దేశ్యంతో పిల్లలను బాగా చదివించారు. ఇద్దరమ్మాయిలు, ఒక అబ్బాయి, తన భార్య పుష్ప కుమారి అంతగా చదువుకోకపోయిన తన పిల్లల చదువుల పట్ల శ్రద్ధ చూపేదని బాలరాజు తెలిపారు. ప్రస్తుతం పిల్లలు ముగ్గురు స్థిరపడ్డారని ఆయన తెలిపారు.

కష్టపడితే విజయం పాదాక్రాంతం..

కష్టపడి చదివితే సాధించలేనిది ఏది లేదంటున్నారు బాలరాజు. లక్ష్య సాధనలో అనేక ఒడిదుడుకులు వస్తాయి. అయినప్పటికీ మన దృష్టి గమ్యం వైపే ఉండాలి. మనం పడిన కష్టాలు చేసిన పనులు చెప్పుకోవడంలో తప్పులేదు.

శని కరుణతో అత్యంత ఉన్నతస్థితి



అశ్వారావుపేట: ప్రతీ ఒక్కరూ అమ్మో శని.. అంటూ భయపడతారు. కాని వాస్తవాన్ని పరిశీలిస్తే శనిదేవుడు కరుణిస్తే సామాన్యుడు సహితం అత్యంత ఉచ్చస్థితికి ఎదుగుతాడని అంటున్నారు అశ్వారావుపేట మండలం, తిరుమలకుంటకు చెందిన రమేష్ చంద్ర ఆచార్యులు.

***శ్లో: నిలాంజన సమాభాసం! రవి పుత్రం యమాగ్రజం
భాయామాకాంత సంభూతం! తం నమామి శనైశ్చరం'***

ఈ శ్లోకాన్ని రోజూ పఠించడం ద్వారా శనిదేవుని కరుణను పొందవచ్చు. శనిదేవుడి పేరు చెప్పగానే అందరూ చెడు జరుగుతుందనే అభిప్రాయంలో ఉంటారు. కాని ఇది సరికాదు. వాస్తవానికి శనిగ్రహం ఇచ్చే రాజయోగం మరే ఇతర గ్రహం ఇవ్వదు. ఆ రాజయోగాన్ని అడ్డుకోలేదు. అతి సామాన్యుడిగా జన్మించి కోటీశ్వరుడు అవటానికి కారణం శని దేవుడి కరుణే. తినడానికి తిండిలేని వాడు కూడా వంద అన్నదాన సత్రాలను కట్టించే స్థాయికి ఎదగడం ఒక్క శని అనుగ్రహంవల్లే సాధ్యం అవుతుంది. ఆయుర్ధాయం లేకపోతే అన్నీ ఉన్నా.. ఏమీ లేనట్లే. ఆయుర్ధాయాన్ని ఇచ్చేది కూడ శనీశ్వరుడే. శని నైతికతకు మారు పేరు.

హృదయ శస్త్రచికిత్సకు రీయింబర్స్‌మెంట్



బోనకల్: అక్యూట్ వయా కార్డియల్ ఇన్‌ప్రాక్షన్, కరోనరీ ఆర్‌టరీ డిసీజ్, బైపాస్ సర్జరీ, పీటీసీఏ-స్టంట్, ఓపెన్ హార్ట్ సర్జరీ, పేస్‌మేకర్, మిట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్‌కు కాని, మరే ఇతర అత్యవసర కేసులలో గాని నిమ్స్, స్విమ్స్ లేదా ప్రభుత్వ ఆసుపత్రులలో కోత విధించకుండా ప్యాకేజీ రేట్ల ప్రకారం రూ.రెండు లక్షల వరకు రీ యింబర్స్‌మెంట్ పొందవచ్చు. రాష్ట్రంలోని, ఇతర రాష్ట్రాలలోని ప్రభుత్వం గుర్తించిన ప్రైవేటు వైద్యశాలలో 10 శాతం కోతతో రీఎంబర్స్‌మెంట్ లభిస్తుంది. స్పెషలిస్టు డాక్టర్ సిఫార్సుతో ఔట్ పేషంట్‌గా తీసుకున్న చికిత్సకైన ఖర్చులు కూడా తిరిగి చెల్లిస్తారు. ఆపరేషన్ తరువాత జీవితాంతం చికిత్సకు అవసరమైన కేసులలో ప్రభుత్వ స్పెషలిస్టు డాక్టర్‌తో ఆరు నెలలకొకసారి ప్రిస్క్రిప్షన్ రీవాలిడేట్ చేయించుకుని, రీఎంబర్స్‌మెంట్ పొందవచ్చు. అత్యవసర కేసులలో ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేటు వైద్యశాలలో పొందిన చికిత్సకైన ఖర్చులు ప్రభుత్వ అనుమతితో రీఎంబర్స్‌మెంట్ చేస్తారు. అయితే ఆరు నెలల్లోగా బిల్లులు దాఖలు చేయాలి. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పరిశీలనతో శాఖాధిపతి మంజూరుతో ఈ బిల్లులు చెల్లిస్తారు.



రాజకీయాల్లోకి వెళ్లకుండా ఇక్కడికి వచ్చారేంటి.. మిమ్మల్ని తీసుకోవడం కుదరదు!

నెలాఖరుకు 'భగీరథ' పూర్తి చేయాలి

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: మిషన్ భగీరథ పనులు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ పనులపై సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా చేయాల్సిన పనులు, ఇప్పటి వరకు పూర్తి చేసిన పనుల వివరాల పురోగతిని తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించేందుకు చేపట్టిన ఈ పథకానికి జిల్లాలో దాదాపు 502 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేయాల్సి ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. పైపులైన్లు వేసేపక్రియ యుద్ధ ప్రాతిపదికన జరగాలని అలసత్వం చేయవద్దని కలెక్టర్ చెప్పారు. పైపులైన్లు వేసే పక్రియకు సంబంధించి ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆతేదీని నిర్ధారించి షెడ్యూల్‌ను అంద చేయాలని, తెలియచేసిన షెడ్యూల్ తేదీ ప్రకారం పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పైపులైన్లతోపాటు 91 స్ట్రక్చర్ పనులు చేయాల్సి ఉందని, ఆ పనులకు సంబంధించి ఇప్పటి వరకు 19 స్ట్రక్చర్ పనులు మాత్రమే పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. మిగిలిన స్ట్రక్చర్ పనులను నవంబర్ నెలవరకు పూర్తి చేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను అనుకున్న ప్రకారం ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు అన్ని పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు జరుగుతున్న పనులతోపాటు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పనులను చేపట్టాలని సూచిం చారు. పనుల సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, మెటీరి యల్ లేకపోవడం వల్ల పనులకు అంతరాయం కలిగిందన్న అంశాలు తన దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఈ శ్రీనివాసరావు, ఈఈ రవీందర్ పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వివరాలను తెలియజేస్తున్న అధికారి

డబుల్ బెడ్ రూం ఇళ్లు సిద్ధం

16న ప్రారంభించనున్న మంత్రి తుమ్మల


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు

దమ్మపేట: మండల పరిధిలో అంకంపాలెంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 16వ తేదీన ప్రారంభించనున్నారు. మొదటి విడతలో మండలంలో ఎంపికయిన ఆరు గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లిలో 20 ఇళ్ల గృహ సముదాయాన్ని మంత్రి జగదీష్ రెడ్డితో కలసి తుమ్మల ప్రారంభించటం తెలిసిందే. అంకంపాలెంలో ఇళ్ల సముదాయాన్ని ఎమ్మెల్యే తాటితో కలసి తుమ్మల ప్రారంభించనున్నారు. తుమ్మల స్వంత మండలమయిన దమ్మపేటలో ఆరు పంచాయతీలకు 120 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో దమ్మపేట, మందలపల్లి, అకినేపల్లి, లింగాలపల్లి గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ సముదాయంలో అన్ని మౌలిక వసతుల కల్పన పూర్తికావచ్చాయి. మంత్రి ప్రారంభ కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

'సర్కారు విద్యను పట్టించుకోని ప్రభుత్వాలు'

యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

మణుగూరు: ప్రభుత్వ విధానాలు విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉంటున్నాయని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. శనివారం మణుగూరులో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యా విధానంలో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పోకడలను మానుకోవాలని డిమాండ్ చేశారు. విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేందుకు గత ప్రభుత్వాలు డిటెన్షన్ విధాన్ని రద్దు చేయగా.. కేంద్ర ప్రభుత్వం తిరిగి 5,8 తరగతుల్లో అమలు చేసేందుకు ప్రయత్నింస్తోందన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకే గురుకులాలను స్థాపిస్తున్నామన్న ప్రభుత్వం.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల గురించి ఆలోచించక పోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాందాస్, అధ్యక్షుడు బి రాజు, కార్యదర్శి బి లాలు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం


ఇంటి నుంచి మంటలు వస్తున్న దృశ్యం

అశ్వారావుపేటటౌన్: షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఓ ఇల్లు దగ్ధమైంది. భద్రాద్రి మండలంలోని అశ్వాపురం మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెంది న కొవ్వాసి కన్నమరాజు పూరింట్లో రెండు కుటుంబాలు జీవిస్తున్నాయి. కన్నమరాజుతో పాటు కుటుంబసభ్యులంతా శనివారం ఉదయం పొలం పనులకు వెళ్లారు. సాయంత్రం ఇంట్లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. విద్యుదాఘాతంలో మంటలు చెలరేగినట్లుగా స్థానికులు గుర్తించారు. ప్రమాదంలో నగదు, దుస్తు లు ధాన్యం, ఆభరణాలు, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. ప్రమాదం వలన రూ.రెండులక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. అగ్నిమాపకశాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేశారు.

ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

● యువకుడికి గాయాలు

కొత్తగూడెం క్రైం: ఆటోను బస్సు ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడికి గాయాలయ్యాయి. గోదావరిఖని డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు భద్రాచలం నుంచి కొత్తగూడెం వెళుతోంది. ఈక్రమంలో కొత్తగూడెం నుంచి బొమ్మనపల్లికి వెళ్తున్న ఆటోను ముర్రేడువాగు బ్రిడ్జిపై ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న బానోత్ నరేష్ కుడికాలికి గాయమైంది. నరేష్ అన్న విశ్వాస్ నాయక్ ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేశారు.

దయగల గోడ అభినందనీయం

జాయింట్ కలెక్టర్ రాంకిషన్

పాల్వంచటౌన్: దయగలగోడ(వృథా వస్తువుల సేకరణకేంద్రం) కార్యక్రమ ఆలోచన అభినందనీయమని జేసీ రాంకిషన్ కొనియాడారు. కళారంగంలో అంతర్జాతీయంగా రాణిస్తూ చిన్నవయస్సులోనే తోటి వారికి సహాయం చేసే దానిలో మేముసైతం అంటూ సమాజసేవకు ముందుకు రావడం మార్గదర్శకమన్నారు. పాల్వంచకు చెందిన అంతర్జాతీయ నృత్య కళాకారిణులు వీ. యశస్విని, తపస్విని పేదలు, అనాథలను ఆదుకునేందుకు వస్తువుల సేకరణకు (వాల్ ఆఫ్ కైండ్‌నెస్) ముందుకు రావడం ఎంతో అభినందనీయ మన్నారు. శనివారం వారి ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని జేసీ ప్రారంభించి మాట్లాడారు. వస్తువులు, బట్టలు, ఆహార పదార్థాలు సేకరించేందుకు ఈ వేదికను ఏర్పాటు చేయడం వారి ఔనత్యాన్ని చాటిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి వస్తువులు కానీ దుస్తులు కానీ ఉంటే ఈ కేంద్రంలో అందించి సమాజ సేవలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మండల రాజు, మానస అకాడమీ డైరెక్టర్ ప్రభుకుమార్, హరివిల్లు ఫౌండేషన్ సుజేష్ నాయర్, లయన్స్‌క్లబ్ ఆఫ్‌గోల్డ్ కత్తి శ్రీను, రాజ్ మనోహర్, లక్కినేని సాయి, మస్తాన్ రావు, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు ఐ.కుమార్ పాల్గొన్నారు.


సేకరించిన బట్టలను స్టాండ్‌కు తగిలిస్తున్న జేసీ రాంకిషన్

అశ్వాపురం సీఐ నరేందర్ బాధ్యతల స్వీకరణ



అశ్వాపురం: అశ్వాపురం సీఐగా అల్లం నరేందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నాలుగు రోజుల క్రితమే అశ్వాపురం సీఐగా నరేందర్‌ను నియమిస్తూ వరంగల్ రేంజి డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అశ్వాపురం సీఐగా పని చేస్తున్న విజయ్‌పాల్‌రెడ్డి డీఐజీ కార్యాలయానికి బదిలీ కాగా అయఆయన నుంచి బాధ్యతలు స్వీకరించారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — నక్షత్రం
- సీతారామ — ఫిదా

మణుగూరు మండల అధికారుల సమాచారం

తహసీల్దార్	9849 906092
ఎంపీడీవో	9440 906948
ఎంఈవో	9440 890114
వ్యవసాయాధికారి	7288 894259
డీఎస్పీ	9440 795326
సీఐ	9440 795327
ఎక్సైజ్ సీఐ	9440 902685
విద్యుత్ ఏడీఈ	9440 811536
విద్యుత్ ఏఈ	9440 811555
ఇరిగేషన్ ఏఈ	9701 362564
పీఆర్ ఏఈ	9492 960748
టెలికం ఏఈ	9440 326999
వైద్యాధికారి	9550 791319
పశువైద్యాధికారి	9866 341589
ఆర్టీసీ డీఎం	7382 825963
ఐకేపీ ఏపీఎం	9704 789728

అభివృద్ధికి బ్రేక్

- కోర్టు ఉత్తర్వులతో నిలిచిన ఎన్నికలు
- కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిపివేత
- పాలక మండలి లేదన్న సాకుతో నిలిపిన వైనం
- ఇదీ మణుగూరు మునిసిపల్ పరిస్థితి



మణుగూరు మునిసిపల్ కార్యాలయం

మణుగూరు రూరల్: మేజర్ పంచాయతీగా ఉన్న మణుగూరు పట్టణాన్ని 2005లో అప్పటి ప్రభుత్వం మునిసిపాలిటీగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నాటి నుంచి మణుగూరు మునిసిపాలిటీకి అన్నీ అవంతారాలే ఎదురవుతున్నాయి. మునిసిపల్ ట్యాక్స్‌లు తాము భరించలే మ ని.. మునిసిపాలిటీని రద్దుచేసి.. పంచాయతీగానే కొనసాగించాలని కోరుతూ.. కొందరు ప్రజలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో ఉన్నత న్యాయస్థానం స్టేటస్ కో ఉత్తర్వులు జారీచేసింది. తుది తీర్పు వెలువడే వరకూ పంచాయతీ లెక్కల ప్రకారమే పన్నులు వసూలు చేసుకోవాలని ఉత్తర్వులను జారీ చేసింది. నాటి నుంచి అటు పూర్తి స్థాయిలో మునిసిపల్ కార్యకలాపాలు సాగకుండా.. ఇటు పంచాయతీగా మారకుండా అధికారులే పాలన సాగిస్తున్నారు. ఇంత వరకూ బాగానే ఉంది. ఇక్కడే అసలు సమస్య ప్రారంభమైంది. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో మునిసిపల్ పాలకవర్గం ఏర్పాటుకు ఎన్నికలు సైతం జరగడం లేదు. పాలకవర్గం లేకపోవడంతో అధికారులే పాలన సాగిస్తున్నారు.

నిలిచిన నిధులు..

మునిసిపాలిటీల కేటగిరీని బట్టి అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతాయి. రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక సంఘం, కేంద్ర ఆర్థిక ప్రణాళిక సంఘం నిధులు విడుదల చేస్తారు. మణుగూరు మునిసిపాలిటీ ఎన్నికల నిర్వహణకు కొన్ని అవాంతరాలు ఉండడంతో ఎన్నికలు జరగక పాలక మండలిని ఏర్పాటు చేయలేక పోయింది. మునిసిపాలిటీకి పాలక మండలి లేదన్న సాకుతో కేంద్ర ప్రభుత్వం 14 ఆర్థిక సంఘం నిధులు సమారు రూ.మూడు కోట్లు నిలిపివేసింది. దీంతో మునిసిపాలిటీలో కేంద్ర నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. మణుగూరు మునిసిపాలిటీలోని మూడు గ్రామాలను పంచాయతీలో కలిపి మునిసిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికలు, పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి ఊసే లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. అయితే కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదన్న అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. పంచాయతీ లెక్కల ప్రకారమే పన్నుల వసూలు చేయాలన్న ఆదేశాల నేపథ్యంలో పాలకవర్గం ఏర్పాటు ఎలా అన్న ప్రశ్న ఉదయిస్తోంది.

పాలకమండలి లేకనే..

నర్సింహారావు, కమిషనర్



మణుగూరు మునిసిపాలిటీలో పాలకవర్గం ఏర్పాటు చేయకపోవడంతోనే 14వ కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలూ అందలేదు.. ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికలను నిర్వహిస్తాము.

పాఠశాలల్లో కృష్ణాష్టమి



ఉట్టికొడుతున్న చిన్నారులు

మణుగూరు రూరల్: మండలంలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు కోలాటం ఆటలు, ఉట్టి కొట్టడం లాంటి కార్యక్రమాలతో పాఠశాలల్లో సందడి వాతావరణం ఏర్పడింది పట్టణంలోని న్యూ కేంబ్రిడ్జ్ పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజి, యుకేజి విద్యార్థులు రాధాకృష్ణ, గోపికల వేషధారణతో సందడి చేశారు. గౌతమ్ మోడల్ పాఠశాలలో రాధాకృష్ణుల, గోపికల వేషధారణ తో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల అధినేత దోసపాటి కార్తీక్, ఇందుమతి, కిషోర్‌కుమార్, నూ కేంబ్రిడ్జి పాఠశాల కరస్పాండెంట్ మోహనన్, సనాల్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణాష్టమి విశేషాన్ని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

వైభవంగా శ్రీనివాసుని శోభాయాత్ర

మణుగూరు: మణుగూరులో శ్రీనివాసుని శోభాయాత్ర శనివారం వైభవంగా నిర్వహించారు. టీటీడీ శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహించనున్నారు. కల్యాణం నేపథ్యంలో శనివారం స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం 8 గంటలకు గుట్టమల్లారం వేద గాయత్రీ మాత ఆలయం వద్ద రథయాత్ర(శోభాయాత్ర)ను ప్రారంభించారు. అక్కడ నుంచి అభయాంజనేయ స్వామి ఆలయం, పీవీ కాలనీ, బాంబే కాలనీ, కూనవరం, సమితిసింగారం, అంబేద్కర్ సెంటర్ మీదుగా సురక్షా బస్టాండ్ సెంటర్ వరకు రథయాత్ర సాగింది. తిరిగి అంబేద్కర్ సెంటర్ మీదుగా అశోక్‌నగర్, సాయిబాబా ఆలయం వరకు సాగింది. అనంతరం కల్యాణం నిర్వహించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంది. ఈ శోభాయాత్రలో కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిభావాన్ని చాటుకున్నారు. శోభాయాత్ర సందర్భంగా అన్ని ప్రాంతాల్లో భక్తులు రథం వద్దకు వచ్చి బిందెలతో నీళ్లు పోసి.. స్వామి వారిని దర్శించుకు తరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాధాకృష్ణ, కేవీ రావు, శంకర్, పూర్ణచందర్‌రావు, పిచ్చేశ్వరరావు, శ్రీరాములు, వెంకట్, ఉమాశంకర్ రాజు, అంకిరెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



శోభాయాత్ర రథం



దర్శించుకుంటున్న భక్తులు

సీపీఎస్‌ను రద్దుచేయాలి: యూటీఎఫ్



పట్టణంలో నిర్వహించిన ప్రదర్శన

మణుగూరు: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలని కోరుతూ.. శనివారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న పించన్ విద్రోహదినంగా పాటిస్తున్నామన్నారు. అందులో భాగంగానే కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నామన్నారు. పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాందాస్, రాజు, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, కారం సీతారామయ్య, పూల్‌సింగ్, నందా తదితరులు పాల్గొన్నారు.

'మాటలతో మభ్యపెడుతున్న కేసీఆర్'

గుండాల: విద్యార్థుల ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణలో, విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంటి ఆరోపించారు. శనివారం గుండాలలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను అవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్న పాలకులు, ప్రభుత్వ పాఠశాలలకు నిధులు ఇవ్వడం లేదన్నారు. ఉపాధ్యాయులను నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రమేష్, ప్రశాంత్, లక్ష్మీనర్సు, ఆదినారాయణ, బొమ్మెర రమేష్ పాల్గొన్నారు.

గిరిజన బాలికల వసతి గృహంలో వైద్యశిబిరం

బూర్గంపాడు: మండల కేంద్రమైన బూర్గంపాడులోని గిరిజన బాలికల వసతి గృహంలో శనివారం మోరంపల్లి బంజర ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ రేవతి పరీక్షలు నిర్వహించారు. వసతి గృహంలోని మొత్తం 28 విద్యార్థినులను పరీక్షించగా, వారిలో ఇద్దరు జ్వరంతో, నలుగురు కడపునొప్పితో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రేవతి మాట్లాడుతూ.. వసతిగృహం ఆవరణంలో ఆపరిశుభ్ర వాతావరణం ఉందన్నారు. దీనివల్ల వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. వసతిగృహ ఆవరణలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సూర్యకాంతం, హెచ్ఈవో సోమ్లానాయక్, వార్డెన్ జ్యోతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



19 విద్యార్థినులను పరీక్షిస్తున్న రేవతి

ఆయకట్టు రైతుల సమావేశం

అశ్వాపురం: మండల పరిధిలోని తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు శనివారం మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశయ్యారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో తుమ్మలచెరువు తూములు ఎత్తాలా.. వద్దా అనే విషయంపై చర్చించారు. ప్రస్తుతం చెరువులో 11 అడుగుల నీరు నిల్వ ఉంది. 15 అడుగుల నీరు చేరితే ఖరీఫ్‌కు డోకా లేనట్లే కానీ.. ప్రస్తుతం వరి నాట్ల సీజన్ ముగుస్తుండటంతో తూములు తీసి నాట్లు వేయాలని కమిటీ నిర్ణయించింది.



సమావేశ దృశ్యం

ఉప సర్పంచిని పరామర్శించిన ఎంఎల్‌ఏ

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుడ్ల రాంమోహన్‌రెడ్డిని ఎంఎల్‌ఏ సున్నం రాజయ్య శనివారం పరామర్శించారు. రామ్మోహన్‌రెడ్డి కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. అనారోగ్యం నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు రవికుమార్, కోటేశ్వరరావు, తాతారావు, బేగ్ తదితరులున్నారు.

సినిమాలు

భద్రాచలం

- ● ఉదయభాస్కర్ ఫిదా
- ● విజయభాస్కర్ మాయామాల్
- ● గోపాలకృష్ణ గౌతమ్ నంద
- ● శివం (సారపాక) ఫిదా

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజిఅధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజు సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

సీసీ వేశారు.. మట్టి మరిచారు

సైడ్‌బర్మ్స్ లేక ప్రజల అవస్థలు ● పట్టించుకోని అధికారులు

చర్ల: చర్ల మండలంలో గత కొద్ది రోజుల క్రితం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, పంచాయితీల నిధులతో సుమారు 37 సీసీ రోడ్లను నిర్మించారు. కానీ ఇప్పటి వరకు రోడ్లకు ఇరువైపులా మట్టి (సైడ్‌బర్మ్‌లు) పోయడం మరిచారు. దీంతో రహదారులు అన్నీ ప్రమాద బరితంగా మారాయి. సీసీ రోడ్డులు సుమారు తొమ్మిది అంగులాల మేర ఎత్తు ఉండడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రెండు పెద్ద వాహనాలు ఒకేసారి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. రహదారులు నిర్మించి నెలలు గడుస్తున్నా ఇంకా మట్టి పోయరా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరగతిన మట్టి పనులు చేపట్టాలని కోరుతున్నారు.

37 సీసీ రోడ్ల నిర్మాణం...

చర్ల మండలంలో గత మార్చి నెలలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం, పంచాయితీ నిధులతో 37 సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. ఈ రోడ్లన్నీ ఆఘమేఘాల మీద పూర్తి చేశారు. ఒక్కో రోడ్డుని సుమారు తొమ్మిది అంగులాల ఎత్తులో నిర్మించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసినందుకు గాను 60 శాతం బిల్లులు కూడా సంబంధిత కాంట్రాక్టర్లు తీసుకున్నట్లు సమాచారం. కానీ ఇప్పటి వరకు రహదారులకు ఇరువైపులా మట్టి పోయలేదు. రోడ్డు ఎత్తులో ఉండడంతో ప్రతీ రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి.



అంబేద్కర్ విగ్రహం ఎదురుగా మట్టి పోయకుండా వదిలేసిన సీసీ రోడ్డు



రాళ్లగూడెంలో మట్టి పోయని సీసీ రోడ్డు

మట్టి పోయకపోవడం వల్ల..

సీసీ రోడ్లను నిర్మించి వెంటనే ఇరువైపులా మట్టి పోయాలి లేకుంటే ప్రమాదాలు జరుగుతాయి. ప్రమాదం జరిగితే తీవ్ర గాయాలు అయ్యే అవకాశం ఉంది. ఇప్పుడు ఇదే పరిస్థితి చర్ల మండలంలో నెలకొంది. 37 సీసీ రోడ్లలో రెండు, మూడు రోడ్లు మినహా చాలా రోడ్లకు మట్టి పోయాల్సి ఉంది. అంబేద్కర్ విగ్రహం ఎదురు వీధిలో నిర్మించిన సీసీ రోడ్డు మట్టి పోయక పోవడంతో ప్రమాదభరితంగా ఉంది. ఇప్పటికే ఈ రోడ్డు మీద అనేక మంది ప్రమాదాల బారిన పడ్డారు. ఇతర రోడ్ల పరిస్థితి ఇదే మాదిరిగా ఉంది. రోడ్ల పరిస్థితి బాగా లేదని అనేక మార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ ప్రమాదాలు జరిగేదాకా స్పందించరా అని ప్రశ్నిస్తున్నారు. రహదారులు నిర్మించి.. నెలలు గడుస్తున్నా.. చర్యలు తీసుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు ఇరువైపులా మట్టి పోయించాలని మండలవాసులు కోరుతున్నారు.

తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఏఎస్పీ



వేడుకలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ సునీల్‌దత్

భద్రాచలం: బంజారాల సంప్రదాయ పండుగ తీజ్‌ను శనివారం భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్ పాల్గొన్నారు. ఆయనకు బంజారాలు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ, ట్రాఫిక్ ఎస్ఐలు పి.కరుణాకర్, ఎం.అబ్బయ్య పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ కరుణాకర్

వేక్సిన్లపై అవగాహన సదస్సులు

చర్ల: చర్ల, సత్యనారాయణపురం వైద్యులు శనివారం మిజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌లపై స్థానికులకు అవగాహన కల్పించారు. సత్యనారాయణపురం వైద్యుడు డాక్టర్ మణికంఠా రెడ్డి ఆర్.కొత్తగూడెం గ్రామస్తులకు, చర్ల వైద్యులు డాక్టర్ నాగరాజు పూజారిగూడెం గ్రామస్తులకు వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. 9 నెలలనుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఈ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. చర్ల సర్పంచి జ్యోతీర్మయి, ఆర్‌కొత్తగూడెం సర్పంచి రవికుమార్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మణికంఠారెడ్డి

ఆదివాసీలపై దాడులు చేస్తే సహించేది లేదు: ఎమ్మెల్యే

కరకగూడెం: ఆదివాసీలపై దాడులు చేస్తే సహించేది లేదని.. రేగళ్ల ప్రజలపై పెట్టిన అక్రమ ఫారెస్టు కేసులను ఎత్తివేయాలని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కరకగూడెంలో జరిగిన సీపీఎం విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అటవీ అధికారుల తీరు నిరంకుశంగా ఉందని.. మహిళలని కూడా చూడకుండా హింసించడం దారుణమన్నారు. ఫారెస్టు అధికారి నాగభూషణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 19 మందిపై కేసులు పెట్టడమే కాకుండా... అందులో బాలింతలైన తల్లులను కూడా కొట్టే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. రేగళ్ల పోడుభూముల ఘటనను అసెంబ్లీలో చర్చిస్తానన్నారు. ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చి టీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతోందన్నారు. రానున్న 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య మాట్లాడుతూ.. పోడు భూముల విషయంలో ఫారెస్టు అధికారులు దౌర్జన్యాలకు దిగుతున్నారన్నారు. అనంతరం కరకగూడెంలో ప్రదర్శన నిర్వహించారు. గిరిజనులపై అటవీ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కనకయ్య, నాగేశ్వరరావు, పుల్లయ్య, వెంకన్న, సాంబశివరావు, చినమల్లయ్య, కాంతారావు, సత్యం, రమేష్, వెంకటనారాయణ, శంకరయ్య, సీతమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

'పేట'లోనూ నకిలీ పాసుపుస్తకాలు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్
- ఆరుగురిపై కేసు నమోదు
- ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

అశ్వారావుపేట: నకిలీ పాసుపుస్తకాల అక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోనూ వెలుగుచూశాయి. మండలంలోని రెండు బ్యాంకుల్లో రుణాలు పొందిన ఆరుగురిపై తహసీల్దారు వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. మండలంలో నకిలీ పుస్తకాలు ముద్రించకుండా పాత పుస్తకాలనే వినియోగించి అక్రమ పద్ధతిలో రుణాలు పొందటం, దీనిలో కొందరు రెవిన్యూ సిబ్బంది హస్తం ఉందనే విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' ముందే చెప్పగా తాజాగా ఇది వెలుగు చూసింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని బ్యాంకుల్లో నకిలీ పాసుపుస్తకాలతో బ్యాంకుల్లో రుణాలు పొందిన విషయం వెలుగులోకి రాగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందం కొద్దిరోజులుగా బ్యాంకుల్లో తనిఖీలు చేపట్టారు. అశ్వారావుపేటలోని ఏపీజీవీబి, వినాయకపురం ఆంధ్రాబ్యాంకులో ఆరుగురు బోగస్ పాసుపుస్తకాలతో రుణాలు పొందినట్లుగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఆసుపాకకు చెందిన అమీనా అనే మహిళకు ఐదు ఎకరాలకు సంబందించిన పట్టాదారు పాసు పుస్తకం ఉంది. ఇందులో తహసీల్దారు కార్యాలయ ముద్రలు, సంతకాలు ఫోర్జరీగా గుర్తించారు. ఏజన్సీలో గిరిజనేతరులకు ప్రభుత్వ భూమిని ఇవ్వరు. కాని ఈమెకు పట్టాదారు పాసుపుస్తకం తయారుచేశారు. తిరుమలకుంట, కన్నాయిగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలోని గాండ్లగూడెం గ్రామానికి చెందిన భూక్యా శ్రీరాం, రాములు, మాలోతు ఆలీబాబు బోగస్ సంతకాలతో పాసుపుస్తకాలు పొందారు. అయితే వీరికి సంబందించిన భూమి రికార్డుల్లో ఒకరంగా, పట్టాదారు పాసుపుస్తకాల్లో మరోరకంగా


దళారుల రాజ్యం!

రుణాలపై 'ఆంధ్రజ్యోతి'లోని కథనం

ఉంది. వీరు అక్రమ పద్ధతిలోనే పాసుపుస్తకాలు పొంది అశ్వారావుపేట గ్రామీణ వికాస బ్యాంకులో రుణాలు పొందినట్లుగా గుర్తించారు. ఆసుపాకకు చెందిన బి.శారద కూడా బోగస్ సంతకాలతో పట్టాదారు పాసుపుస్తకం పొందినట్లుగా తనిఖీల్లో తేలింది. తిరుమలకుంటలకు చెందిన టి.రాంబాబు పట్టాదారు పుస్తకం పొందగా అట్టి భూమి రికార్డుల ప్రకారం మరొకరి పేరున ఉంది. వినాయకపురం ఆంధ్రాబ్యాంకులో రుణం పొందినట్లుగా గుర్తించారు.

పోలీసులకు ఫిర్యాదు

నకిలీ పాసుపుస్తకాలతో బ్యాంకు రుణాలు పొందిన ఆరుగురిపై తహసీల్దారు వెంకటేశ్వర్లు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్‌ఐ సురేశ్‌కుమార్ బోగస్ పట్టాదారు పాసుపుస్తకాలతో రుణాలు పొందిన ఎస్‌కే. అమీనా, బి.శారద, టి.రాంబాబు, భూక్యా రాములు, భూక్యా శ్రీరాం, మాలోతు ఆలీబాబుపై సెక్షన్ 420, 468, 471, 120(బి) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేశ్‌కుమార్ తెలిపారు.

రెవెన్యూ అధికారుల హస్తంపై అనుమానం

ప్రస్తుతం వెలుగుచూసిన బోగస్ పాసు పుస్తకాల విషయంలో రెవిన్యూ అధికారుల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెలుగు చూసిన పట్టాదారు పాసు పుస్తకాలు ఎక్కడో తయారుచేసినవి కావని తెలుస్తుంది. అంటే ఈపట్టాదారు పాసుపుస్తకాల జారీలో కొందరు రెవెన్యూ సిబ్బంది హస్తం ఉన్నట్లుగా అనుమానాలు వ్యక్తమవుతన్నాయి. కొంతకాలంగా రెవిన్యూశాఖ ద్వారానే బోగస్ పాసుపుస్తకాలు జారీ అయ్యాయనే ప్రచారం జరుగుతుంది. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే మరికొన్ని పాసుపుస్తకాలు దొరకటంతో పాటు రెవెన్యూ అధికారుల లీలలు బయటపడే అవకాశం ఉంది.

ప్రాణం తీసిన అతివేగం

బస్సు ఢీ కొనటంతో సైకిలిస్టు దుర్మరణం

ఏన్కూరు మండలంలో ఘటన

ఏన్కూరు: మండల పరిధిలోని గార్లొడ్డు గ్రామంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన బర్రోత్ కరుణ(48) బొంతల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో శనివారం సైకిల్‌పై ఏన్కూరు మీదుగా గార్లొడ్డు వైపు వెళ్తున్నాడు. ఖమ్మం నుంచి మణుగూరు వైపు వెళ్తున్న బస్సు సైకిల్‌ను ఢీకొట్టింది. కరుణ అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనాస్థలాన్ని ఎస్‌ఐ తోట నాగరాజు పరిశీలించి వివరించారు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ నాగరాజు కేసు నమోదు చేశారు.కరుణ కుటుంబానికి తక్షణసాయంగా ఆర్టీసీ అధికారులు రూ.ఐదువేలను అందజేశారు.

ప్రాణం తీసిన అతివేగం

అతివేగంగా వస్తున్న ఈ బస్సు సైకిల్‌ను ఢీకొట్టడమేకాకుండా కారును సైతం ఢీకొట్టింది. అయితే ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న కొత్తగూడేనికి చెందిన శ్రీనివాస్, సలీం, భరత్ క్షేమంగా బయటపడ్డారు. కారు కొంతమేరకు దెబ్బతింది.

రెండురోజుల వ్యవధిలో ముగ్గురు మృతి

రెండురోజుల వ్యవధిలోనే ఇదే గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృత్యువాతపడ్డారు. రెండురోజుల క్రితం గార్లొడ్డు గ్రామసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన తండ్రికూతుళ్లు మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన మరువకముందే శనివారం ఉదయం ఇదే గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తి మృతిచెందాడు. వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



ఘటన ప్రదేశంలో కరుణ మృతదేహం



బస్సు ఢీకొన్న సంఘటనలో దెబ్బతిన్న కారు

డెంగ్యూతో మహిళ మృతి

ఖమ్మంరూరల్: డెంగ్యూ జ్వరంతో ఓ మహిళ మృతిచెందింది. ఈ సంఘటన ఖమ్మం జిల్లా ఖమ్మంరూరల్ మండలం గోల్లపాడులో శనివారం జరిగింది. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం జమ్మి మణెమ్మ(38) గత ఆదివారం జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడి వైద్యులు సక్రమంగా పట్టించుకోవడం లేదని గురువారం ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మణెమ్మ రక్తపరీక్షలు నిర్వహించి డెంగ్యూగానిర్ధారించారు. వెంటనే హైదరాబాదుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. శుక్రవారం హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతు శనివారం మృతిచెందింది.

యువతీ, యువకుడి అదృశ్యం

రఘునాథపాలెం: ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామానికి చెందిన ఓ యువతీ, యువకుడు అదృశ్యమైనట్టు ఇరు కుటుంబాల సభ్యులు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. గ్రామానికి చెందిన పావురాల రాజేష్ మాయమాటలు చెప్పి తమ కూతురిని తీసుకెళ్లాడని యువతి తల్లి ఫిర్యాదు చేశారు. రాజేష్‌కు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. దీంతో తన భర్త కన్పించడం లేదని భార్య త్రివేణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇరు కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు ఎస్‌ఐ గోపీ కేసు నమోదు చేశారు.

'హాక్ ఐ'తో ప్రజలకు మరింత భద్రత: ఖమ్మం సీపీ



'హాక్ ఐ' ఆప్ పనితీరు వివరిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం క్రైం: హాక్ ఐ అనే మొబైల్ ఆప్ ద్వారా నేరాల నియంత్రణ తోపాటు ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నామని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించటం ద్వారా పోలీస్ శాఖపరంగా ప్రజల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. హైదరాబాద్, సైబరాబాద్‌లలో ఇప్పటికే ఇది అమలులో ఉందన్నారు. ఈ విధానం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో త్వరలో అమలు చేయనున్నట్లు చెప్పారు.. ఇందు కోసం ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ వినియోగదారులు తమ ఫోన్‌లో హాక్ఐ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలను పొందుపరచాలన్నారు.. పోలీస్ సహాయం అవసరమైన సమయంలో సేవ్ ఆఫ్ మై సోల్ (ఎస్ఓఎస్) బటన్ నొక్కితే సంబందిత సెల్‌ఫోన్‌దారుల పూర్తి సమాచారం వారు ఏ ప్రాంతంలో ఉన్నారనే ఆధారాలతో పరిసర పోలీస్ స్టేషన్లకు, కమాండ్ కంట్రోల్ రూంలకు, పెట్రోలింగ్ వాహనాలకు చేరుతుందన్నారు.. ఈవిధానం ముఖ్యంగా మహిళలు ఆపదకు గురైన సమయంలో ఉపయోగ పడుతుందన్నారు.. దీంతోపాటు ట్రాఫిక్‌జాం, తదితర ట్రాఫిక్ ఇబ్బందులపై ఫిర్యాదు చేసేందుకు, రోడ్డు నిబంధనల ఉల్లంఘన, రోడ్డుప్రమాదాల వంటివి పోలీస్ శాఖకు తెలియ జేసేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఫిర్యాదుల ఫొటోలు, వీడియోలు డేటాబేస్‌లలో రికార్డు అవుతాయన్నారు. ఇళ్లను కిరాయిలకు ఇచ్చే వారి వివరాలు, ఇళ్లలో పనులకు నియమించేవారి వివరాలను సైతం ఈ ఆప్‌లో పొందుపరిచే వీలుందన్నారు. ఈసమావేశంలో ఏసీపీలు, గణేష్, సురేష్, రాజేష్ సీఐలు పాల్గొన్నారు.

మవోయిస్టు ఏరియా కమిటీ

సభ్యుడి లొంగుబాటు

భద్రాచలం: సీపీఐ మావోయిస్టు మణుగూరు ఏరియా కమిటీ మణుగూరు ఎల్‌వోఎస్ కమాండర్ సోడి దేవయ్య అలియాస్ దుడవయ్య శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్ ఎదుట లొంగిపోయారు. భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ సునీల్‌దత్, ఎస్‌ఐ సత్యనారాయణ ఈ వివరాలను వెల్లడించారు. చర్ల మండలం రాళ్లగట్టుకు చెందిన దేవయ్య 2012లో చర్ల ఎల్‌వోఎస్‌గా పనిచేసిన విజయ్ ప్రోద్బలంతో దళంలో చేరాడు. అప్పటి మావోయిస్టు ఖమ్మం జిల్లా కార్యదర్శి సుఖదేవ్‌కు 2013నుంచి 2014 వరకు గార్డుగా పని చేశాడు. 2015 నుంచి 2016లో మణుగూరు ఏరియా కమిటీ దళసభ్యుడిగా, అనంతరం ఏరియా కమిటీసభ్యుడిగా పని చేశారు. తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు కార్యదర్శి హరిభూషణ్‌తో 2016 మార్చి డిసెంబర్ వరకు పని చేశారు. అనంతరం మణుగూరు ఏరియా కమిటీ సభ్యుడిగా, కమాండర్‌గా 2017 జనవరి నుంచి వ్యవహరించారు. అతనిపేరిట చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం పోలీసు స్టేషన్‌ల పరిధిలో 21 కేసులు నమోదు అయ్యాయని ఏఎస్పీ వెల్లడించారు. పోలీసు అధికారులు పలుదఫాలు జనజీవన స్రవంతిలో కలవాలని కుటుంబ సభ్యులు పిలుపునిచ్చిన క్రమంలో దేవయ్య లొంగిపోయినట్లు ఏఎస్పీ సునీల్‌దత్ తెలిపారు.

గుర్తు తెలియని

వృద్ధుడి మృతి



కొత్తగూడెం క్రైం: కొత్తగూడెం పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని వ్యాగన్ ప్రిపేర్డ్ యార్డ్‌లో గుర్తు తెలియని వృద్ధుడు (70)శనివారం మృతి చెందాడు. మృతుడు తెలుపురంగు షర్ట్‌పై నలుపు గీతలు, బ్లూకలర్ పాయింట్ ధరించి ఉన్నాడు. వివరాలు తెలియకపోవటంతో మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. రైల్వే ఎఎస్‌ఐ పరశు రాములు కేసు నమోదు చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.




సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	02

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300



- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.


● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	00
వందగదుల సదనం	62	00
శ్రీరామ సదనం	18	00
టీటీడీ సదనం	26	00
సౌమిత్రి సదనం	30	00

సంప్రదించండి..



దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

జవాబుచెప్పలేక పోతున్నాం..

నిధులు ఇవ్వడంలేదని జడ్పీటీసీ సభ్యుల అసంతృప్తి
ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకున్న విపక్షం
రైతుల సమగ్రవివారాలు అందిచాలి జడ్పీచైర్‌పర్సన్ కవిత

ఖమ్మం కలెక్టరేట్: 'జిల్లా పరిషత్ సభ్యులుగా మూడేళ్లు కావస్తోంది. నిధులు లేకపాయే... ప్రజలకు జవాబుచెప్పలేక పోతున్నాం.. గ్రామాల్లో ఒక్క బోరును కూడా వేయలేక పోతున్నాం... ఎన్నాళ్లిలా? నిధుల కోసం ప్రభుత్వానికి కనీసం తీర్మాణం చేసైనా మన ఆవేదనను వ్యక్త పరచాలి' అంటూ పలువురు జడ్పీటీసీ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జడ్పీ అధ్యక్షురాలు గడిపల్లి కవిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఖమ్మం డీఆర్వో శివశ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జేసీలు రాంకిషన్, దామోదర్‌రెడ్డితో పాటు జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విపక్ష జడ్పీటీసీలు ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. తొలుత సమావేశాన్ని ప్రారంభించక ముందే జడ్పీ కో ఆప్షన్ సభ్యులు జియాఉద్దీన్, ఎండీ మౌలానా, దుమ్ముగూడెం సీపీఎం జడ్పీటీసీ సత్యానారాయణమూర్తి, న్యూడెమోక్రసీ సభ్యులు బయ్యారం, ఇల్లెందు జడ్పీటీసీలు గౌని అయిలయ్య, చంద్ర అరుణ, కొత్తగూడెం జడ్పీటీసీ గిడ్ల పరంజ్యోతిరావు మాట్లాడారు. నిధులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలేమో తమ ప్రాధాన్యం లేకుండానే వారికి ఇష్టం వచ్చిన ప్రాంతాలకు నిధులు కేటాయించుకుంటున్నారు.. అంటూ తమ ఆవేధనను వ్యక్తం చేశారు. కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో జడ్పీటీసీలకు జడ్పీకి ప్రభుత్వం నిధులిస్తోంది. మన జిల్లాల నుంచి గ్రానైట్, ఇసుక నుంచి ప్రభుత్వానికి భారీగా ఆదాయం లబిస్తున్నా రూపాయికూడా నిధులు ఇవ్వడంలేదు... ఇప్పటికైనా జడ్పీటీసీలకు నిధులు కేటాయించాలంటూ దీనిపై ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలంటూ సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. దీనికి



ఎమ్మెల్యేతో విపక్షసభ్యుల వాగ్వాదం

జడ్పీ అధ్యక్షురాలు కవిత సభ్యులకు సర్ధిచెప్పడానికి ప్రయత్నించినప్పటికీ వారు పట్టుబట్టారు. ఆ తర్వాత తీర్మానం చేద్దామని చెప్పడంతో సభ్యులు శాంతించారు. ఆ తర్వాత సభ కొనసాగింది.

సభకు గౌరవమివ్వరా....?

జిల్లాలో ఎన్నో ప్రజాసమస్యలున్నాయి... మూడేళ్లయినా ఇంకా పలు శాఖలపై చర్చించనే లేదు.... ఎందుకిలా.. ఎజెండా రూపొందించే ముందు ఇలాంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కూడా పలువురు జడ్పీటీసీ సభ్యులు సమావేశంలో పాయింట్ లేవనెత్తారు. గత సమావేశాల్లో చర్చించిన అంశాలపై అధికారులు నివేధికలనే ఇవ్వడంలేదు. ఏటీఆర్ నివేదికలను రూపొందించక పోయినప్పటికీ మనం ఏమీ అనడం లేదు.. అందుకే జడ్పీ సమావేశంలో చర్చించిన అంశాలకు, సమస్యల పరిష్కారానికి దిక్కులేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ప్రశ్నకు జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సభ ప్రారంభమే కాలేదు... అజెండా అంశాలపై చర్చిస్తే ఎలా... సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారనగానే.. దుమ్ముగూడెం జడ్పీటీసీ సత్యనారాయణమూర్తి చైర్‌పర్సన్ మాటలను ఖండించారు... నాలుగు జిల్లాలు... ఇంత మంది సభ్యులు సభకు హాజరైతే కనీసం ఏ జిల్లా నుంచి కలెక్టర్లు హాజరు కాలేదు... దీన్ని భట్టే తెలుస్తోంది.. మన సమావే శాలకు వారిస్తున్న గౌరవం ఏపాటిదో అంటూ ఆరో పించారు. జడ్పీ సమావేశానికి , స్టాండింగ్ కమి టీల సమావేశాలకు, కనీసం మండలాల్లో జరిగే జనరల్ బాడీ సమావేశాలకు కూడా అధికారులు రావడం లేదు.. సబార్డినేట్ అధికారులను పంపించి చేతులు దులుపుకుంటున్నారంటూ దుమ్ముగూడెం జడ్పీటీసీ



మాట్లాడుతున్న జడ్పీటీసీలు

సభ్యుడు సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత అజెండా అంశాలపై చర్చ కొనసాగింది.

వ్యవసాయంపై చర్చ..

ఉదయం 11:25 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు వ్యవసాయశాఖ అంశాలపై చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అధికారుల తీరుపై విరుచుకు పడ్డారు. ఇన్‌చార్జ్ జేడీఏ విజయనిర్మల ప్రగతి నివేధికలను చదివి వినిపిస్తుండగా కో ఆప్షన్ సభ్యులు జియాఉద్దీన్ వర్షపాతం వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని కోరారు. దీని వలన కరువు వచ్చినప్పుడు జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ ద్వారా విత్తనాలు సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా అవి కేవలం సోసైటీల్లో విక్రయించారని అందరికీ అందలేదంటూ సభ్యులు ఆరోపించారు. రుణాలు, అవినీతి సమస్యలపై వ్యవసాయాధికారులను ప్రశ్నించారు.

● వైద్యం ఆరోగ్య శాఖపై జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు, భద్రాద్రి కొత్తగూడెం డీఎంహెచ్‌వో దయానంద్ వివరించారు. వైద్యధికారు లు స్థానికంగా ఉంటూ వైద్య సేవలను అందించాలని పలువురు సభ్యులు కోరారు. ఇంకా ఉపాధిహామీ, విద్యరంగ సమస్యలపై చర్చ కొనసాగింది.

ఖమ్మం డీఆర్వో జె శివశ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల జేసీలు రాంకిషన్, దామెదర్‌రెడ్డి తోపాటు జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, జిల్లా వ్యవసాయఅధికారిణి విజయనిర్మల, డాక్టర్ కొండల్‌రావు, ఎన్నెస్పీ ఎస్ఈ , తో పాటు నాలుగు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: పువ్వాడ అజయ్ ఎమ్మెల్యే, ఖమ్మం



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. సీతారామాతో జిల్లా సస్యశ్యామలవుతందన్నారు. రైతులు సమగ్ర సర్వే ద్వారా వివరాలు సేకరించి భవిష్యత్తులో ఎకరాకు రూ 4వేల చొప్పున ఖరీఫ్, రబీ పంటలకు అందించి పెట్టుబడులకు ఆసరా నిస్తోందన్నారు.

ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకున్న విపక్ష సభ్యులు

ఎమ్మెల్యే పువ్వాడ ప్రసంగిస్తూ అభివృద్ధిపనుల గురించి వివరిస్తుండగా విపక్ష జడ్పీటీసీ సభ్యులు ప్రసంగాలు చేస్తున్నారు.. ఇది అసెంబ్లీ కాదని వారించడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు జడ్పీటీసీ సభ్యులు సమావేశానికి కనీసం ఒక్క ఎమ్మెల్యే కూడా రాలేదని విమర్శించారు.

రైతు సర్వేకు సహకరించాలి జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత



రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖలో ఏఈవోలను నియమించి ఆ శాఖను బలోపేతం చేసింది. తద్వారా రాష్ట్రంలో ప్రతి రైతుల వివరాలను సమగ్ర సర్వే ద్వారా తెలుసుకుని భవిష్యత్తులో రైతుల పెట్టుబడి కోసం ఎకరాకు రూ.నాలుగువేల చొప్పున ఖరీఫ్, రబీ పంటలకు అందించేందుకు సన్నాహాలు చేస్తోందన్నారు. దీనికోసం రైతులు గ్రామాల్లోకి వచ్చే అధికారులకు సహకరించాలి.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి




జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్జూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸......................
2. YRAE ▸......................
3. TECU ▸......................

పదాలు కనుక్కోండి



కాంక్రీట్

నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం



పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.




పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.

ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?


బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

సర్కారు భూమి.. అయితేనేమీ?



స్థలాన్ని పరిశీలిస్తున్న పశుసంవర్ధకశాఖ ఏడీ

● క్రమబద్ధీకరణపేరుతో ప్రభుత్వ స్థలానికి పట్టాలు
● చక్రం తిప్పిన పూర్వ మహిళా తహసీల్దార్

అశ్వారావుపేట/అశ్వారావుపేట టౌన్: అశ్వారావుపేట పట్టణంలోని సర్వే నెం. 1165లో రూ. పది కోట్ల విలువైన ఓ ప్రభుత్వ కార్యాలయ స్థలాన్ని ఓ విశ్రాంతి ఉద్యోగి భార్యకు రెవెన్యూ అధికారులు కట్టబెట్టారు. ఏకంగా క్రమబద్ధీకరణ పేరుతో పట్టాలు జారీ చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ మహిళా తహసీల్దార్ హయాంలో ఈ అక్రమానికి తెరలేసినట్టు విశ్వసనీయ సమాచారం. పంచాయతీరాజ్ శాఖలో నాలుగో తరగతి ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ పొందిన(ఇటీవల) ఓ ఉద్యోగి పూర్వపు సమితి గోదాం స్థలాన్ని కబ్జా చేశారనే ఆరోపణలున్నాయి. దీనిపై అప్పట్లో అధికారులకు ఫిర్యాదులందాయి. పత్రికల్లో కథనాలూ ప్రచురితమయ్యాయి. అయినప్పటికీ తీసుకున్న చర్యలు శూన్యం.

గజం రూ.వేలల్లో..

ఈ స్థలం పట్టణంలోని రింగ్‌రోడ్డు సమీపంలో స్టేట్ హైవేరోడ్డును ఆనుకొని ఉంది. ఇక్కడ గజం రూ. వేలల్లో ఉంటుంది. ఇంత విలువైన ప్రదేశంలోని ఓ ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించి స్థలంలో రెవెన్యూ అధికారులు క్రమబద్ధీకరణ పేరుతో సదరు విశ్రాంతి ఉద్యోగి భార్య పేరుతో 310 గజాల స్థలానికి పట్టాలు జారీ చేశారు. దీని విలువ మార్కెట్ ప్రకారం రూ. కోట్లల్లో ఉంటుంది.

ఎలా ఇచ్చారు?

క్రమబద్ధీకరణ పేరుతో పట్టాలు జారీచేసిన ప్రదేశాన్ని శనివారం 'ఆంధ్రజ్యోతి' పరిశీలించింది. స్థలానికి ఉత్తర, దక్షిణాలవైపు సమితి గోదాం స్థలం ఉంది. కానీ మధ్యలో ఉన్న భూమికి పట్టాజారీ చేయడం వివాదాస్పదంగా మారింది. ఇదే లా సాధ్యమని పట్టణ ప్రజలు విస్తుపోతున్నారు.

చర్యలు తీసుకో వాల్సింది పోయి

ఓ ప్రభుత్వ ఉద్యోగి అదే శాఖకు సంబంధించిన భూమిని ఆక్రమించుకొన్నాడు. ఆ స్థలాన్ని జీఓ నెం.59 ప్రకారం తన భార్యపేరుతో క్రమబద్ధీకరణ చేయమని దరఖాస్తు చేసుకొన్నాడు. సాధ్యసాధ్యాలు పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మిన్నకుండటం విమర్శలకు తావిస్తోంది. ఏకంగా అతడి భార్య పేరు మీదుగా జీవో నెం. 59 ప్రకారం క్రమబద్ధీకరించడం గమనార్హం. అంతేకాక 58, 59 జీఓల కింద పట్టణానికి చెందిన వేలాదిమంది పేదలు తాము నివాసముంటున్న స్థలాలను క్రమబద్ధీకరించాలని చేసుకున్న దరఖాస్తులను రెవెన్యూ అధికారులు వివిధ కారణాలు చూపుతూ తిరస్కరించారు. మొత్తం దరఖాస్తుల్లో ఈ ఒక్కదాన్నే అధికారులు అనుమతించడం.. ఆగమేఘాల మీద క్రమబద్ధీకరించడం గమనార్హం. నేరుగా విశ్రాంతి ఉద్యోగి పేరుతో పట్టాలు జారీ చేశారు. రూ.కోట్లు విలువ చేసే భూమిని అప్పనంగా క్రమబద్ధీరణ జీవోను అడ్డుపెట్టుకొని పట్టాలు జారీ చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

సమితి గోదాం స్థలం (సర్వేనంబర్: 1,165లో) పశుసంవర్ధకశాఖ అవసరాలకోసం ప్రభుత్వం 2,178 గజాల స్థలాన్ని కేటాయించింది. వీరికి కేటాయించిన స్థలం మధ్యలో ఈ ఉద్యోగికి క్రమబద్ధీకరణ చేసి పట్టా జారీ చేసిన స్థలం ఉంది.

ఏడీ ఫిర్యాదుతో ..

దీనిపై పశుసంవర్ధకశాఖ ఏడీ బాలకృష్ణ, జిల్లా ఉన్నతాధికారులు, తహసీల్దార్‌కు ఫిర్యాదులు చేశారు. అయినా అధికారుల్లో చలనం కలగకపోవడం పలు విమర్శలకు దారి తీస్తోంది.

చేతులు మారిన రూ.లక్షలు

రూ.కోట్ల విలువైన ఈ స్థలం క్రమబద్దీకరణ విషయంలో రూ.లక్షలు చేతులు మారాయంటూ ఆరోపణలు ఉన్నాయి. మండలంలో అనేక అవకతవకలకు కారణమైన ఓ తహసీల్దార్ హయాంలో ఈ భారీ అక్రమానికి తెరతీసినట్టు చెపుతున్నారు. సదరు తహసీల్దార్ మాటపై నమ్మకంతో ఉన్నతాధికారులు సైతం ఈ ఫైలుపై సంతకం చేయడం ద్వారా ఇరుక్కొని పోయినట్టు ప్రచారం జరుగుతోంది. ఆ తర్వాత నిజానిజాలు వెలుగులోకి వచ్చినప్పటికీ ఓ డివిజన్ అధికారి సంతకంతో ఈ పట్టా జారీ అయ్యాయి. ఈక్రమంలో ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందుతున్నారు.

నిర్మాణాలకు రంగం సిద్ధం

క్రమబద్దీకరణ పేరుతో పట్టాను పొందిన ఆ విశ్రాంతి ఉద్యోగి భార్య పేరుతో పేరుతో నిర్మాణాలు చేపట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. గ్రామపంచాయతీకి నిర్మాణపు అనుమతులకోసం దరఖాస్తుచేసుకున్నట్టు సమాచారం. అనుమతులు ఇంకా చేతికి రాకపోవడంతో భూమిని చదును చేసుకొని అనుమతి కోసం ఎదురుచూస్తున్నారు.

తహసీల్దార్ ఏమంటున్నారంటే..

దీనిపై తహసీల్దార్ వెంకటేశ్వర్లును వివరణ కోరగా విషయంను పరిశీలించాల్సి ఉంది. గతంలోనే ఉన్నతాధికారుల సంతకాలతో పట్టా జారీకావడంతో అందులో జోక్యం చేసుకోవడం బాగోదేమో అంటూ దాట వేశారు.

శిఖం.. అన్యాక్రాంతం

150 ఎకరాల ఆక్రమణ ● దర్జాగా పంటల సాగు



చెరువు శిఖాన్ని చూపుతున్న కరివారిగూడెం రైతులు

జూలూరుపాడు: జూలూరుపాడు మండలంలోని కరివారిగూడెం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 317లో సింగభూపాలెం చెరువు 754.28 ఎకరాల్లో విస్తరించి ఉంది. సుమారు 150 ఎకరాలు శిఖం ఉంది. దీనిని కొందరు కబ్జా చేశారు. వరి,పత్తి పంటలను సాగు చేస్తున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిసినప్పటికీ వారు పంటలు సాగు చేస్తుండటం గమనార్హం. ఈ వ్యవహారం ముంజేతి కంకణమైనప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

ఫిర్యాదులు ఇచ్చినా

చెరువు శిఖం ఆక్రమణకు గురై గత కొన్ని ఏళ్ళక్రితం కరివారిగూడెం గ్రామంలో రైతుల మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయి. దీంతో కొంతమంది రైతులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్‌కూ వెళ్లింది. పోలీసులు, రెవెన్యూ అధికారులు చేసిన హెచ్చరికలతో ఆక్రమణదారులు కొంతకాలం చెరువు శిఖంలో చేపడుతున్న సాగుకు విరామం ఇచ్చారు. మూడేళ్ల నుంచి ఆక్రమణ రైతులు చెరువు శిఖం భూమిలో పంటలు చేస్తున్నారు. ఇందులో సుమారు 40 నుంచి 50 మంది కరివారిగూడెం గ్రామానికి చెందిన రైతులు పంటలు పండించి లాభాలు గడిస్తున్నారే విమర్శలు వినిపిస్తున్నాయి.

రైతుల మధ్య వివాదాలు

గ్రామానికి చెందిన పలువురు రైతులు తమపశువులను మేపుకునేందుకు సింగభూపాలెం చెరువులోకి తోలుకెళ్తుండా... శిఖాన్ని ఆక్రమించుకున్న వారు అడ్డుకుంటుండంతో వివాదాలు ఏర్పడుతున్నాయి. ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని చెరువు శిఖాన్ని స్వాధీనం చేసుకోవాలని కొంతమంది రైతులు రెవెన్యూ అదికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికి సదరు అధికారులు పట్టించుకోవటం లేదు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

సింగభూపాలెం చెరువు శిఖాన్ని కబ్జా ఘటనపై ఐదు రోజుల క్రితం సేవాలాల్‌సేనా నాయకులు, కొంతమంది రైతులు కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు ఫిర్యాదు చేశారు. శిఖంలో అక్రమంగా సాగు చేపడుతూ తమను చెరువు వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వివరించారు.

నోటీసులు జారీ చేస్తాం :నరసింహామూర్తి, వీఆర్‌వో, కరివారిగూడెం

సింగభూపాలెం చెరువు శిఖాన్ని ఆక్రమించుకున వారికి నోటీసులను జారీ చేస్తాం. ఏడాది క్రితం చెరువు శిఖాన్ని సర్వే చేశాం. హద్దులు గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాం.

సై!

సింగరేణి ఎన్నికలకు సంఘాలు సిద్ధం

గెలుపుపై ఎవరి ధీమా వారిదే...

'వారసత్వం' పోటు ఎవరికో?

ఇల్లెందు: సింగరేణి కాలరీస్‌లో కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈక్రమంలో వ్యూహ ప్రతివ్యూహాలతో వివిధ కార్మిక సంఘాలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకొంటున్నాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదేనంటూ దీమా వ్యక్తం చేస్తున్నాయి. కొద్ది నెలల వరకు వారసత్వ ఉద్యోగాలతో టీబీజీకేఎస్ లాభపడుతుందని ప్రత్యర్థి సంఘాలు భావించాయి. ఏదో ఒక తిరకాసు పెట్టయినా ఎన్నికలను వాయిదా వేయించాలని నిర్ణయించుకున్నాయి. న్యాయస్థానం తీర్పు ప్రకారం సింగరేణిలో వారసత్వ డిపెం డెంట్ ఉద్యోగాల విధానం రద్దుకావడం లాంటి పరిణామాలు టీబీజీకేఎస్‌పై ప్రతికూలతను చూపుతాయన్న భావనలతో ప్రత్యరిధ సంఘాలు ఎన్నికలకు సై అంటున్నట్లు వినికిడి.

ఎవరి ధీమా వారిది

సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికల్లో ప్రధాన ప్రత్యర్థులుగా తలపడుతున్న టీబీజీకేఎస్, ఏఐటీయూసీ సంఘాల నేతలు ఎవరికి వారు గెలుపుపై దీమా వ్యక్తం చేస్తున్నారు. ఐదో సారి జరుగుతున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నాయకులు గెలుపు ఓటములను ప్రభావితం చేసే అంశాలతో ప్రచార భేరీ మోగించేందుకు సిద్ధమవుతున్నారు. నిజానికి రెండేళ్లుగా బొగ్గు గనులపై గేట్ మీటింగ్‌లు, ఇతర సమావేశాల ద్వారా వివిధ కార్మిక సంఘాలు తమ వాణిని వినిపిస్తున్నాయి. ఇకపై ఓట్లు అభ్యర్థిస్తూ జరిపే ప్రచారాలు మరికొంత భిన్నంగా, ప్రత్యర్థి సంఘాలకు కంగుతిపించేలా వుండేందుకు ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. 2012లో జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా గెలుపొందింది. వేర్వేరు ఏరియాల్లో ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, ఐఎన్‌టీయూసీ సంఘాలు ప్రాతినిధ్య సంఘాలు గెలుపొందాయి. 2016 అగస్టుతోనే గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినప్పటికీ వేర్వేరు కారణాలతోఎన్నికలు నిర్వహించలేదు.

వారసత్వ ఉద్యోగాల చుట్టూ ఎన్నికల ప్రచారం

సింగరేణి ఎన్నికల్లో వారసత్వ డిపెండెంట్ ఉద్యోగాల అంశం కీలక ప్రధాన ప్రచార అస్త్రంగా మారి ఫలితాలను ప్రభావితం చేస్తుందనడం అతిశయోక్తికాదు. సింగరేణిలో వీఆర్ఎస్ డిపెండెంట్ అమలు చేస్తామని సీఎం కేసీఆర్, టీబీజీకేఎస్ ఇచ్చిన హామీల మేరకు నియామకాల ప్రక్రియ ప్రారంభమై సూప్రీం కోర్టు తీర్పుతో వారసత్వం అటకెక్కింది. గని కార్మికులు వీఆర్ఎస్‌ను కోల్పోయేందుకు మీరంటే మీరే కారణమంటూ టీబీజీకేస్, ఇతర కేంద్ర కార్మిక సంఘాలు పరస్పరం దూషించుకుంటున్నాయి. బొగ్గుగని కార్మికులు సైతం డిపెండెంట్ ఉద్యోగాలు కొలిక్కి రాకపోవడంపట్ల ఆగ్రహంతో ఉన్నారు. సీఎం వీఆర్ఎస్ డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ హామీని పారిశ్రామిక వివాదాల చట్టం పరిధి 12(3) సెక్షన్ పరిధిలో అగ్రిమెంట్ చేయాలని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ సీఐటీయూ పట్టుబట్టాయి. ఇతర సంఘాలతో అగ్రిమెంట్ అవసరమే లేదంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ అమలు జరుపవచ్చంటూ టీబీజీకేఎస్ కూడా పట్టుబట్టింది. ఇదే క్రమంలో ఓ నిరుద్యోగి దాఖలు చేసిన రిట్‌పిటీషన్ ఆధారంగా వారసత్వం, పూర్తిగా రద్దుకావడంతో ఈ పరిణామాలకు నైతిక బాధ్యత మీదేనంటూ పరస్పరం విమర్శలు సాగిస్తూనే వున్నాయి. ఇదే అంశం మరో సారి సింగరేణి ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రంగా మారనుంది.

టేకులపల్లిలో ఘనంగా శ్రీనివాస కళ్యాణం

టేకులపల్లి: టేకులపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారంరాత్రి శ్రీశ్రీనివాస కల్యాణం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ అయ్యగారి అర్చక బృందం, అన్నమాచార్య బృందం భజనలు పలువురిని ఆకట్టుకొన్నాయి. ఈసందర్భగా టేకులపల్లిలో బస్‌స్టాండ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు టేకులపలల్లి పట్టణం మామిడి తోరణాలతో కళకళలాడింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా పాల్గొన్నారు. కల్యాణోత్సవ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

హలో..సింగరేణి
సీఎండీ ఆఫీస్, హైదరాబాద్
040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం
08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ
08744-243021
డైరెక్టర్ ఆపరేషన్స్
08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్
08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం
08744-245005
డైరెక్టర్ పీపీ
08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్
08744-245967


ఎస్వో టు జీఎంకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వాలి

మణుగూరు: సింగరేణిలో బదిలీ కోల్‌ఫిల్లర్ల పోస్టులకు ధరఖాస్తు చేసుకుని.. పోటీ పరీక్షలకు హాజరయ్యే ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్వాసిత గ్రామాల ఎస్టీ అభ్యర్థులు ఏరియా ఎస్వోటు జీఎంకు శనివారం వినతిపత్రం సమర్పించారు. 665 బదిలీ ఫిల్లర్ల పోస్టులను భర్తీ చేసేందుకు యాజమాన్యం ప్రకటన విడుదల చేయడంతో సింగరేణి నిర్వాసిత గ్రామాలైన కొత్త పదమగూడెం, కొత్త కొమ్ముగూడెం, కొత్త కొండాపురాలకు చెందిన అభ్యర్థులు ఈ మేరకు వినతిని అందించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్‌డి నాసర్ పాషా మాట్లాడారు.కార్యక్రమంలో గిరిజన అభ్యర్థులు హరీష్, రవి, శ్రీను, తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి'

టేకులపల్లి: కేవోసీలో గత కంపెనీలలో పనిచేసి డ్రా ద్వారా ఎంపికైన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు డి.ప్రసాద్ డిమాండ్ చేశారు. 204మంది కార్మికులకు గాను ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు, సీఐ సమక్షంలో కొంతమంది కార్మికులకే ఉపాధి అవకాశాలు ఉన్నాయని డ్రా పద్ధతిన 40మందిని ఎంపిక చేశారన్నారు. మూడునెలలుగా కేవోసీలో ఓవర్ బర్డెన్(ఓబీ) పనులు నిర్వహిస్తుండటంతో కార్మికులను పనుల్లోకి తీసుకోకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు గణితి కోటేశ్వరరావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, శ్రీను, యాదగిరి, ఎంపికైన కార్మికులు పాల్గొన్నారు.

పార్కు కార్మికులకు వేతనాలు చెల్లించాలి

మణుగూరు: సింగరేణి మణుగూరు ఏరియాలో మల్లేపల్లి, బంగ్లాస్ ఏరియా, కూనవరం పార్కుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఇఫ్టూ ఏరియా నాయకుడు ఎం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కాంట్రాక్టు కార్మికులకు రెండు నెలలుగా కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించడం లేదన్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కాంట్రాక్టర్లు వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు రమేష్, వెంకటేశ్వర్లు, సంజీవ్, వెంకన్న, ముత్తయ్య, సీత పాల్గొన్నారు.

బదిలీ ఏజెంట్‌కు ఘనసన్మానం

ఇల్లెందుటౌన్: సింగరేణి ఇల్లెందు ఏరియా ఏజెంట్‌గా పని చేసి కొత్తగూడెం కార్పొరేట్‌కు బదిలీ అయిన రామచందర్‌ను శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో సన్మానించారు. జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ రామచందర్‌కు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇల్లెందు ఏరియాలో రామచందర్ చేసిన సేవలను జీఎం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం మల్లేల సుబ్బారావు, ఏజెంట్ బొళ్లం వెంకటేశ్వర్లు, పీఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఏజెంట్‌ను సన్మానిస్తున్న జీఎం లక్ష్మీనారాయణ

హెచ్ఎంఎస్‌తోనే సమస్యల పరిష్కారం

● బీఎంఎస్ నేత రియాజ్

గోదావరిఖని: హెచ్ఎంఎస్‌తోనే కార్మికుల సమస్యలు పరిష్కరించబడుతాయని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్‌కు చెందిన నాయకులు హెచ్ఎంఎస్‌లో చేరారు. రియాజ్ అహ్మద్ వారికి కండువాలు కప్పి యూనియన్‌లోని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం తాము చిత్తశుద్ధితో పోరాటం చేస్తుండడం వల్ల కార్మికులంద రూ తమవైపు చూస్తున్నారని తెలిపారు. రానున్న రోజు ల్లో మరిన్ని హక్కులు సాధిస్తామని రియాజ్ హామీ ఇ చ్చారు. నాయకులు కన్నం సత్యనారాయణ, విజయ్‌కుమార్, అక్బర్ అలీ, రాములు, అక్బర్‌పాషా, ఎం రవీం దర్, రామకృష్ణ, మనోజ్ కుమార్ తదితరులు యూనియన్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి సత్తయ్య పాల్గొన్నారు.

●ప్రమాదంలో గోదావరిఖని ఉనికి..

యైటింక్లయిన్‌కాలనీ: 5ఇం క్లయిన్ గని మూసి వేసి ఓసీపీ చేస్తే గోదావరిఖని ఉనికే ప్రమాదంలో పడుతుందని, ఓసీపీని ఖని ప్రజలతో కలసి అడ్డుకుంటామని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మ ద్ పేర్కొన్నారు. శనివారం ఆర్జీ-2 ఏరియావర్క్‌షాప్, వీకేపీ గనుల్లో జరిగిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మా ట్లాడారు.


గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

టీబీజీకేఎస్‌ను మరోసారి గెలిపిస్తే కార్మికులకు మరిన్ని కష్టాలు తప్పవని, సెంటిమెంట్‌తో గెలిపిస్తే యాజమాన్యం పంచన చేరారని ఎద్దేవా చేశారు. వీఆర్ఎస్ ఇస్తామని కోర్టు పేరుచెప్పి తప్పించుకుంటున్నారని, కేవలం సర్క్యులర్‌ను మాత్రమే కోర్టులు తప్పుప ట్టిన విషయాన్ని కార్మికులు గుర్తించాలన్నారు. తాడిచర్ల బొగ్గు బ్లాక్ ప్రైవేట్‌పరం కావడం టీబీజీకేఎస్ వైఫల్య మని రియాజ్ పేర్కొన్నారు. వేజ్‌బోర్డులో జరిగిన ఒ ప్పందాలను అమలు చేయించలేని టీబీజీకేఎస్‌కు జా తీయ సంఘాలను విమర్శించే అర్హతలేదన్నారు. . టీబీ జీకేఎస్ ట్రేడ్ యూనియన్ లక్షణాలు లేవని, అదో రాజకీయ పార్టీగా రియాజ్ పేర్కొన్నారు.

చెరువులో పురుగులమందు పిచికారీ

చేపల మృతి.. ఇద్దరికి అస్వస్థత

కొత్తగూడెంక్రైం: చెరువులో ఇద్దరు వ్యక్తులు పురుగులమందు పిచికారీ చేశారు. ఫలితంగా రూ. లక్షలు విలువ చేసే చేపలు మృత్యువాతపడ్డాయి. క్రిమిసంహారక మందు పిచికారీ చేసిన ఇద్దరు వ్యక్తులు కూడా అస్వస్థతకు గురయ్యారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సుజాతనగర్ మండల పరిధిలో గరీబ్‌పేట చెరువు ఉంది. ఇందులో చేపలను పెంచుతున్నారు. ఈనేపథ్యంలో చంద్రుగొండ మండలం దామరచెరువుకు చెందిన వెంకన్న, వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు చెరువులో క్రిమిసంహారక మందు పిచికారీ చేశారు. మందు తీవ్రతకు చేపలన్నీ చనిపోయాయని తెలుస్తోంది. మందు పిచికారీ చేసే సమయంలో సదరు వ్యక్తులు అస్వస్థతకు గురైనట్టు సమాచారం. వీరిలో వెంకన్న పరిస్థితి విషమంగా ఉంది. కాగా ఈసంఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

'కేశబోయిన ఆశయసాధనకు కృషిచేయాలి'


పాల్వంచ టౌన్: ఇటీవల కేటీపీఎస్ కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తూ మృతి చెందిన కేశబోయిన నాగేశ్వరరావు ఆశయ సాధనకు పాటుపడాలని 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ. వజీర్ అన్నారు. శనివారం కేటీపీఎస్ వోఅండ్ఎం, కోల్‌ప్లాంట్- బి యార్డు వద్ద ఏర్పాటు చేసిన కేశబోయిన నాగేశ్వరరావు సంతాపసభలో మౌనం పాటించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాగేశ్వరరావు కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తామన్నారు. విలీనప్రక్రియలో మిగిలిపోయిన 1,398 మంది కార్మికులను త్వరలో విలీనం చేస్తామని సీఎండి హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో 1535 యూనియన్ నాయకులు ఎ. శంకరమూర్తి, కొర్ర వెంకట్, పుట్ట నాగేశ్వరరావు, డి. రాధకృష్ణ, ఎ. శ్రీనివాసు, ఎ. వెంకటేశ్వర్లు, పి. శ్రీనివాసరావు, హెచ్-43 నాయకులు


మాట్లాడుతున్న 1535 అధ్యక్షుడు వజీర్

పీవీ. వెంకటేశ్వరరెడ్డి, ఎండి. బషీర్, హెచ్-48 నాయకులు డి. ఆంజనేయులు, టి. విజయకుమార్, 1535 కార్యాలయ సెక్రటరీ ఎ. వెంకటేశ్వర్లు, కె. కొమరయ్య, వెంకటసోములు, ఎస్‌డి. రఫీ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

పాల్వంచ టౌన్: పాల్వంచ పట్టణానికి చెందిన శతాధిక వృద్ధురాలు చంద్ర అనసూర్యమ్మ (102) అనారోగ్యంతో శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆమె కుటుంబీకులు గతంలో ఇల్లెందు ప్రాంతంలో భూస్వాములుగా ఉండేవారు. అనసూర్యమ్మ భర్త నర్సయ్య, ఆయన సోదరులు కొండయ్య, రామయ్యను రజాకార్లు కాల్చి చంపారు. తరువాత అనసూయమ్మ కుటుంబం పాల్వంచలో స్థిరపడింది.


అనసూర్యమ్మ (ఫైల్)

గణేష్ ఉత్సవాల్లో అనుమతి లేకుండా విద్యుత్ వాడితే చర్యలు

● ఏడీఈ రహీముల్లా హుస్సేన్

కొత్తగూడెం క్రైం: సబ్ డివిజన్ పరిధిలో గణేష్ ఉత్సవాల్లో అనుమతి లేకుండా విద్యుత్ వాడితే చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (టీఎస్ఎన్‌పీడీసీఎల్) ఎండి.రహీముల్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు మండలాల పరిధిలోని వినాయకచవితి సందర్భంగా 25 నుంచి జరిగే గణేష్ నవరాత్రులకు విద్యుత్ వినియోగించే ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తుగా సంబంధిత ఏఈ, ఏఈఈ కార్యాలయంలో తాము వాడబోయే లోడు వివరాలను తెలపాలన్నారు. ఒక్క కిలో వాట్‌కు రూ.1406, 1.5 కిలో వాట్ వరకు 2085, 1.5 నుంచి 2 కిలోవాట్స్ వరకు రూ.2,745, రెండు కిలోవాట్స్ నుంచి పైన ప్రతి కిలో వాట్‌కు రూ.1,406 చొప్పున (2745+1406) డీడీ రూపంలో చెల్లించాలన్నారు. చవితి నవరాత్రి ఉత్సవాల్లో ఎఇ, ఎఇఇకి సమాచారం అందించకుండా విద్యుత్ వినియోగం చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్సవ కమటీ సభ్యులు విషయాన్ని గమనించాలన్నారు.

రైతులకు అన్యాయం చేస్తే పతనం తప్పదు

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెంటౌన్: చట్టాలను తుంగలో తొక్కి గిరిజనులు, దళితులు, పేదలు అనాదిగా సాగుచేసుకుంటున్న భూములను హరితహారం, ప్రాజెక్ట్‌ల పేరుతో లాక్కుంటే ఊరుకోబోమని, రైతుల పక్షాన ప్రతిఘటన ఉద్యమాలు చేపడతామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. స్థానిక శేషగిరి భవన్‌లో శనివారం జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాసిత రైతులకు ప్రత్యామ్నాయ భూములు, పరిహారం చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడి అమాయక ప్రజల నుంచి భూములను లాక్కునే చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి షేక్ సాబిర్‌పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పరిపాలన కొనసాగుతోందని, ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని, ప్రజాస్వామ్య భావ వ్యక్తీకరణకు అడ్డు పడుతున్నారని విమర్శించారు. క్రమబద్ధీకరణలో అన్యాయానికి గురైన కేటీపీఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగి నాగేశ్వరరావు కుటుంబానికి న్యాయం చేయాలని పోరాడిన ప్రతిపక్ష నేతలను అర్ధరాత్రి అరెస్ట్ చేసి సుదూర పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం కేసీఆర్ నిరంకుశ పాలనకు అద్దం పడుతోందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలు ఒక్కటై పోరాడి సాధించుకున్న తెలంగాణాలో ప్రజల ఆకాంక్షలు నెరవేరడంలేదన్నారు. మూడేళ్ల పాలన ముగిసినప్పటికీ ప్రజలకు తెలంగాణ ఫలాలు అంద లేదన్నారు. లక్ష ఉద్యోగాలంటూ ప్రకటనలు ఇవ్వడమే కానీ ఒక్క నియామకానికి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్రంలోని ఎన్‌డీయే, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం



మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

కావాలని పిలుపునిచ్చారు. సయ్యద్ సలీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మండె వీర హన్మంతరావు, బరిగెల సాయిలు, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, ముత్యాల విశ్వనాథం, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మీ కుమారి, కల్లూరి వెంకటేశ్వర్లు, కె. సారయ్య, బందెల నర్సయ్య, నరాటి ప్రసాద్, బోళ్ల సూర్యం పాల్గొన్నారు.

అశ్వారావుపేట అధికారుల సమాచారం			
సీఐ	9440795332	వ్యవసాయశాఖ ఏడీ	7288894213
ఎస్ఐ	9440904267	వ్యవసాయశాఖ ఏవో	7288894251
తహసీల్దార్	9701346977	గుమ్మడిపల్లి పీహెచ్‌సీ	9866562696
ఎంపీడీవో	9440906944	వినయకపురంపీహెచ్‌సీ	9666191991

'స్వచ్ఛ' ప్రాధాన్యం గుర్తించాలి

స్వచ్ఛ వారోత్సవాల్లో బతుకమ్మ బతుకమ్మ నెత్తిన మహిళలు

ప్రజలంతా తమ ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని పిలుపు

ములకలపల్లి: మండలంలోని మాధారం గ్రామంలో స్వచ్ఛ వారోత్సవాల్లో భాగంగా మహిళలు బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలుచేశారు. శనివారం ఎంపీడీవో నాగలక్ష్మి, ఏపీఎం రవికుమార్, ఏపీవో విజయలక్ష్మీ, పంచాయతీ సర్పంచ్ కీసరిలక్ష్మీ, ఎంపీటీసీ ఊకంటి రవికుమార్ ఆధ్వర్యంలో ముందుగా పలువురి ఇళ్లవద్ద మరుగుదొడ్ల నిర్మాణాలను శంకు స్థాపన నిర్వహించారు. అనంతరం గ్రామ పాఠశాలలో మహిళలంతా చేరి బతుకమ్మలను పేర్చి అధికారులతో కలిసి ఆట, పాటలతో బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను నెత్తినపెట్టి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి సమీప పాములేరు వాగులో వాటిని నిమజ్జనం చేశారు. ప్రతీఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, మాదారం గ్రామపరిశుభ్రతకు మారుపేరుగా నిలవాలని అధికారులు గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు, వెలుగు సీసీ చెన్నమ్మ, వెంకటేశ్వరరావు, గ్రామదీపిక ముదిగొండ మహాలక్ష్మీ, గ్రామసమాఖ్య సభ్యులు చిట్టెమ్మ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

'స్వచ్ఛపల్లెల్లో భాగస్వాములు కావాలి'

అశ్వారావుపేట రూరల్: బహిరంగ మలవిసర్జన నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని, మరుగుదొడ్లు మంజూరెన లబ్దిదారులు వెంటనే నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని సర్పంచి మనుగొండ మహాలక్ష్మీ సూచించారు. మండలంలోని నారంవారిగూడెంలో స్వచ్ఛవారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రామంలో ప్రదర్శన, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సదస్సును జరిపారు. మరుగుదొడ్డి ఆవశ్యకతను వివరిస్తూ గ్రామంలో ప్రదర్శన జరిపారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ పంచాయతీలో 289 మరుగుదొడ్లు మంజూరు కాగా ఇప్పటివరకు కేవలం 20మాత్రమే పూర్తయ్యాయని, మరో 16 నిర్మాణ దశలో ఉండగా 253 అసలు ప్రారంభమే కాలేదన్నారు. మరుగుదొడ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ వెంటనే నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు వెంకటేశ్వర్లు, సీవో వెంకటరావుతో తదితరులు పాల్గొన్నారు.



మాధారంలో బతుకమ్మలతో ఊరేగింపు



నారంవారిగూడెంలో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ఉన్నవారికే మళ్లీ ఇస్తారా..?

జగన్నాథపురం సర్పంచ్‌ను నిలదీసిన మహిళలు

మరుగుదొడ్లు ఉన్నవారికే మళ్లీ మంజూరు చేస్తున్నారని ఆరోపణ



సర్పంచ్ కృష్ణను నిలదీస్తున్న మహిళలు

ములకలపల్లి: గ్రామంలో మరుగుదొడ్లు ఉన్న వారికే మరలా అధికారులు మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నారని జగన్నాథపురం గ్రామ మహిళలు సర్పంచ్ సోయం కృష్ణను నిలదీశారు. మరుగుదొడ్లు నిర్మించుకుంటామని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకున్నా... లేని వారికి మంజూరు కావడంలేదని, ఉన్న వారికే మరలా మరుగుదొడ్లు మంజూరవుతున్నాయని మహిళలు ఆరోపించారు. శనివారం స్వచ్ఛ వారోత్సవాల్లో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను క్లీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ రమాదేవి, గ్రామ దీపిక, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

'ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాలు పెరగాలి'

అశ్వారావుపేట రూరల్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా సిబ్బంది గర్భిణిలకు తగిన అవగాహన కల్పించాలని వైద్యులు ప్రసాద్ సూచించారు. మండలంలోని వినాయకపురం ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఆసుపాక కాలనీ, వినాయకపురం, కోనేరు బజారు, అచ్యుతాపురం, రెడ్డిగూడెం, మొద్దులమడ, దురదపాడు గ్రామాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో గర్భిణిలు, బాలింతలు, చిన్నారులకు ప లు రకాల వ్యాధులు రాకుండా ఉండేందుకు టీకాలు వేశారు. ఆసుపాక, వినాయకపురం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాన్ని వైద్యులు ప్రసాద్ పరిశీలించారు. టీకాలు వేసే విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భవతులు తప్పనిసరిగా ప్రభుత్వ వైద్యశాలల్లోనే నెల నెలా పరీక్షలు చేయించుకుంటూ ప్రసవం పొందాలన్నారు. సిబ్బంది కూడా కేసీఆర్ కిట్‌పై అవగాహన కలిగించాలన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో రేణుకాదేవి, సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, హెచ్‌ఈవో రాజు, హెచ్‌ఎస్ శ్రీను, ఏఎన్ఎంలు లక్ష్మీ, జ్యోతి, వెంకటరమణ, చిలకమ్మ, బేబి నాంచారి, వెంకటలక్ష్మీ, రాములమ్మ, చెల్లమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న వైద్యులు

ఆశలన్నీ పత్తిపైనే..

● ఏపుగా ఎదిగిన మొక్కలు.. ● దిగుబడిపై రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

చంద్రుగొండ: సమయాను కూలంగా కురుస్తోన్న వర్షాలకు పత్తిసాగు ఆశాజనకంగా ఉంది. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో 18వేల ఎకరాల్లో పత్తిని వ్యాపార, వాణిజ్య పంటగా సాగుచేస్తున్నారు. గతేడాది మిరపలో గిట్టుబాటు ధరలేక ఆర్థికంగా నష్టాలు చవిచూసిన రైతులు ఈ ఏడాది పత్తిసాగుపై దృష్టిసారించారు. గతేడాది కంటే ఈ ఏడాది అదనంగా 3వేల ఎకరాల్లో పత్తిసాగు విస్తీర్ణం పెరిగింది. ప్రస్తుతం పూతదశలో ఎకరానికి రూ.30వేల వరకు రైతులు పెట్టుబడులు వెచ్చించారు. ఎకరానికి 35 క్వింటాళ్ల దిగుబడి లక్ష్యంగా రైతులు సస్యరక్షణలు చేపడుతున్నారు. చంద్రుగొండ, గుర్రాయిగూడెం, బెండాలపాడు, బాలికుంట, తోకలగూడెం, గానుగపాడు, మద్దుకూరు, దామరచర్ల, తదితర గ్రామాల్లో ప్రధాన పంటగా పత్తిని సేద్యంచేస్తున్నారు. అధిక దిగుబడులు సాధించేందుకు రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి సలహాలు, సూచనలు చేయాలని రైతులు కోరుతున్నారు.



ఆశాజనకంగా పత్తిచేను

నిరుపేదకు ఆర్థికసాయం

అశ్వారావుపేట రూరల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నిరుపేద యువకుడికి శనివారం దాతలు సాయం అందించారు. అశ్వారావుపేట మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన తోడెం సురేశ్ కొద్దిరోజుల క్రితం పండువారిగూడెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సురేశ్‌కు తీవ్రంగా గాయాలుకాగా కుడికాలు తొలగించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవటంతో నారాయణపురం గ్రామానికి చెందిన చిన్నంశెట్టి శోభనాద్రి, వెంకమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు రూ. 10వేలను ఎంపీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి పల్లవి ద్వారా అందజేశారు. కార్యక్రమంలో చిన్నంశెట్టి వాసు, వెంకటనరసింహం, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నులకాని శ్రీను, ఆకుల శ్రీను పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న ఎంపీటీసీ పల్లవి

'ఇసుక ర్యాంపుల్లో నిబంధనలు పాటించాలి'

ములకలపల్లి: పొగళ్లపల్లి పంచాయతీలో ఇసుక ర్యాంపులను నిబంధనల మేరకు నిర్వహించాలని పంచాయతీ వార్డు మెంబర్లు శనివారం తహసీల్దార్ రాంనరేష్‌కు వినతిపత్రం అందజేశారు. డంపింగ్ చేయకుండా వాగు నుంచే నేరుగా ట్రాక్టర్ల ద్వారా నేరుగా లోడింగ్ చేస్తున్నారని, దీని వల్ల పంచాయతీకి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పంచాయతీ ఉపసర్పంచ్ అవులూరి విజయకుమారి, కందుల రాంబాబు, రవి, ప్రకాష్, గజ్జెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వార్డు సభ్యులు

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ములకలపల్లి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ములకలపల్లిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ వసతిగృహం ఎదుట పతాకాన్ని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్జెల సందీప్ ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై అలు పెరగని పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మహేష్, సమ్మయ్య, భద్రం తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

దమ్మపేట: పేకాట స్థావరంపై ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో దమ్మపేట పోలీసులు శనివారం దాడి చేశారు. దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.16300/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో దాడిచేసినట్లు ఆయన తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

శ్రీనాగలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు శంకుస్థాపన

దమ్మపేట: మండలంలో నాగుపల్లిలో శ్రీనాగలింగేశ్వర స్వామి దేవాలయ జీర్ణోద్ధరణకు శనివారం శివస్వామీజీ ఆశీస్సులతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. హోమగుండంతో నాభి శిలాస్థాపన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాగుపల్లి గ్రామానికి పేరు శ్రీనాగలింగేశ్వరస్వామి దేవాలయంతోనే వచ్చిందని తెలిపారు. ఆలయ జీర్ణోద్ధరణకు తెలంగాణ రాష్ట్ర సర్వశ్రేయ నిధి నుంచి రూ.22లక్షలు మంజూరయినట్లు నిర్మాణ కమిటి తెలిపింది. ఈ కార్యక్రమంలో కందిమళ్ల లక్ష్మీనారాయణ, పొన్నగంటి లక్ష్మీనారాయణ, చీకటి బాలాజీ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న దృశ్యం

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహార్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

పురస్కారాలు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగుపెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

q స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ q వాటర్ ఫేజ్ q లిక్విడ్ పంప్ q వాటర్ చిల్లర్ q ఎయిర్ కంప్రెషర్ q వాటర్ హీటింగ్ సిస్టం q సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం q షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం q ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

q పాలిమర్ q ఎఐఎస్ q యాసిడ్ స్లరి q ఎస్ఎల్ఎస్ q ఎస్ఎల్ఇఎస్ q యూరియా q ఫైన్ సాల్ట్ q కాస్టిక్ సోడా q పర్‌ఫ్యూమ్స్ q కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above


10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow P = ₹1600$
When interest compounded half-yearly,
C.I $= 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$
$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$
$= 1600 \times \frac{34481}{160000} = ₹\,344.81$
S.I $= \frac{1600\times2\times10}{100} = ₹\,320$
∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.
$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.
$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2 + x - 3 = 0$
$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$
$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$
∴ Cost of 2.5 kg wheat
$= \frac{42}{168}\times 20\times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality
$= \frac{6c_1\times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$
$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics
$= 1800 \times \frac{17}{100}\times\frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$
= 57.48% ≈ 57%

7. (2) Required total
$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$
$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together
$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P $= 50000\times\frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47{,}500\times\frac{85}{100} = ₹40{,}375$
and additional discount for cash payment
$= 40{,}375\times\frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2\times\frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4+\frac{1}{2} = 4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **‘అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్’** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, హాజరైన భక్తులు

భక్త్రాద్రి

- భక్తులతో కిటకిటలాడుతున్న రామాలయం
- వరుస సెలవులతో భారీగా తరలివస్తున్న వైనం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. శనివారం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యంలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం, పరిసరాల్లో కోలాహలం నెలకొంది. వేకువ జామునుంచే భక్తులు పవిత్రగోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి, తమ ఆరాధ్యదైవమైన భద్రాద్రి రామయ్య దర్శనం కోసం క్యూలైన్లల్లో భారీగా భక్తులు బారులుతీరారు. ఈ సందర్భంగా ఆలయంలో సువర్ణ తులసీ ఆర్చన, సహస్రనామార్చన, నిత్యకల్యాణం, కేశవనామార్చన, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నిత్యకల్యాణంలో అధిక సంఖ్యంలో పాల్గొన్నారు. శనివారం, ఆదివారం సెలవులతో పాటు సోమవారం కృష్ణాష్టమి, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో సెలవులు రావడంతో భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వస్తున్నారు. ఇదిలా ఉండగా రామయ్య దర్శనం అనంతరం వేలల్లో భక్తులు, పర్యాటకులు ఏపీలోని పాపికొండలు-పేరంటాలపల్లి, కొల్లూరు హట్స్‌కు తరలి వెళ్తున్నారు. కాటేజీలు, సత్రాలు, లాడ్జీలు పూర్తిగా నిండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

మరో ముందడుగు

- 'సీతారామ' పర్యావరణ సర్వేకు కేంద్రం ఓకే
- త్వరలోనే అనుమతుల మంజూరు
- ఊపందుకోనున్న పనులు

అశ్వాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీతారామ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుమతులను సంబంధించి మరో ముందడుగు పడింది. ఇప్పటికే మొదటి దశ పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తయ్యింది. తాజాగా క్రేంద ప్రభుత్వం పర్యావరణంపై పడే ప్రభావాన్ని అంచనా వేసేందుకు సర్వేకు అనుమతి ఇచ్చింది. ఇది పూర్తి కాగానే పనులు ఊపందుకుంటాయని అధికారులు భావిస్తున్నారు. ఉమ్మడి ఏపీలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌సాగర్ పేరుతో మండల పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ప్రాజెక్టు నిర్మాణానిక రూపకల్పన చేసింది. ఈక్రమంలోనే తెలంగాణ ఏర్పడటం.. టీఆర్‌ఎస్ అధికారంలో కి రావడంతో.. ప్రాజెక్టుకు రీ డిజైనింగ్ చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీతారామ ప్రాజెక్టు రూపకల్పన చేసింది. గత ఏడాది ఫిబ్రవరి 17న సీఎం కేసీఆర్ టేకులపల్లి మండలం రోళ్లపాడు వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రూ.11,931 కోట్ల అంచనా వ్యయంతో అంచనాలు రూపొందించారు. మొదటి దశ పనులకు సంబంధించి 1200 ఎకరాల భూమిని సేకరించారు. ఏప్రిల్ 25న మంత్రితుమ్మల నాగేశ్వరరావు బీజీ కొత్తూరు వద్ద పంపు హౌస్ నిర్మాణానికి సంబంధించిన పనులను ప్రారంభించారు. పంపు హౌస్ నిర్మాణ పనులు అమీర్ద వద్ద కెనాల్ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. కుమ్మరిగూడెం వద్ద సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్ట వద్ద నుంచి 70.4 టీఎంసీల నీటిని ఉమ్మడి జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని పలు మండలాలకు సాగునీరు అందించనున్నారు. కేంద్రం పర్యావరణ అటవీశాఖ అనుమతులకు సంబంధించి సర్వేకు ఆదేశించడంతో త్వరలోనే అనుమతులు రానున్నాయి.

ప్రాజెక్టు వివరాలు

కొత్త ఆయకట్టు	ఐదు లక్షల ఎకరాలు
నీటి సామర్థ్యం గతంలో	50 టీఎంసీలు.
కొత్తగా	70.4 టీఎంసీలు
అప్రోజ్ కెనాల్ పొడవు	100 కి.మీ.
గ్రావిటీ కెనాల్ పొడవు	450 కి.మీ.
రిజర్వాయర్లు	ఐదు
ఫేజ్-1: దుమ్ముగూడెం ఆనకట్టనుంచి టేకులపల్లి మండలం రోళ్లపాడు వరకు	
ఫేజ్-2: రోళ్లపాడు నుంచి పాలేరు రిజర్వాయర్ వరకు	

భూ సేకరణ వివరాలు

మొదటి దశ అటవీ భూమి	4,767 ఎకరాలు
అటవీయేతర భూమి	7,1275 ఎకరాలు
మొత్తం	11,942ఎకరాలు
రెండో దశలో అటవీభూమి	6,700 ఎకరాలు,
అటవీయేతర భూమి	5,041 ఎకరాలు
మొత్తం	11,741 ఎకరాలు



'సీతారామ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం (ఫైల్)

శ్రీహావిష తల్లీపిల్లల ఆసుపత్రి ప్రారంభం

ఖమ్మం టౌన్: ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీకేబజార్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీహవిష తల్లీ పిల్లల ఆస్పత్రి, టెస్ట్‌ట్యూబ్ బేబీసెంటర్‌ను శనివారం ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ ప్రవీణ్‌కోట, స్త్రీ, ప్రసూతి, గర్భకోశ వ్యాధుల వైద్యనిపుణులు, డాక్టర్ ఉషా పారా, పారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ హవిష తల్లీపిల్లల ఆస్పత్రి, సంతాన సాఫల్య కేంద్రం ప్రారంభించారు. డాక్టర్ ప్రవీణ్‌కోట కన్సల్టెన్సీ రూమ్‌ను ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డాక్టర్ ఉషా పారా కన్సల్టెన్సీ రూమ్‌ను ఏఎంసీ చైర్మన్ జి.కృష్ణ, ఎస్‌ఐసీయూను డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్, ఆపరేషన్ థియేటర్‌ను డాక్టర్ కోట శ్రీహరి, ఐసీయూను టీఎస్ సీడ్స్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సీఐసీయూను జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, ఐవీఎఫ్ సెంటర్‌ను డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, డాక్టర్ రేణుక ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కోట మాట్లాడుతూ నవజాత శిశువులు, చిన్న పిల్లల కోసం అత్యాధునిక వసతులతో శ్రీ హవిష ఆస్పత్రిని ప్రారంభించామని, రెండు ఐసీయూలు, మూడు ఆపరేషన్ థియేటర్లు, మూడు ల్యాబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే సంతాన సాఫ ల్యం కోసం అత్యాధునికమైన ఐవీఎఫ్ మాడ్యులార్ ల్యాబ్‌తోపాటు తెలంగాణ లో మొట్టమొదటిదైన ఎస్‌ఎల్ ఈ 6000వెంటిలేటర్ సౌకర్యం ఉందన్నారు. డాక్టర్ ఉషాపారా మాట్లాడుతూ పిల్లలు లేని వారి కోసం అండం తయారు చేసే విధానానికి సంబం. దించిన అన్ని పరికరాలు తమ ఆస్పత్రిలో ఉన్నాయన్నారు. సీ - పాప్, డి- ఫైబ్రిలేదర్ వంటి ఆధునాతన యంత్రాలు ఉన్నాయన్నారు. ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, నాయకులు పోతినేని సుదర్శన్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐతం సత్యం, సీపీఐజిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు, ఎన్‌డీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, వైద్యులు రాజేష్‌గార్గే, గంగరాజు, శెట్టిపల్లి నాగేశ్వరరావు, కిషోర్‌బాబు, గోపీకృష్ణ, బొలికొండ శ్రీనివాసరావు, గ్రానైట్ ప్రముఖులు వద్దిరాజు రవిచంద్ర, యలమద్ది శ్రీనివాసరావు, పొదిల రవికుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, పారా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు వలరాజు, నాగరాజు హాజరయ్యారు.



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

ద్వితీయ శ్రీమద్భాగవత సప్తాహం ప్రారంభం..


భద్రాద్రిలో 19 వరకు నిర్వహణ

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నుంచి చిత్రకూట మండపంలో ద్వితీయ శ్రీ మద్భాగవత సప్తాహం ప్రారంభమైంది. శ్రీ కృష్ణ భగవానుని జయంతిని పురస్కరించు కొని గతేడాది ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. రెండో ఏడాది కూడా అద్వితీయంగా జరగాలనే సంకల్పంతో ఈ ఏడాది శ్రీమద్భా గవతాన్ని సంపూర్ణ హవనంగా చేస్తూ సప్తహ దీక్షతో శ్రీమద్భాగవత మహాక్రతువు గా చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటల నుంచి 7.30 వరకు ఆరాధన, సేవాకాలం, మంగళశాసనం, 7.30 నుంచి 9వరకు వేద విన్నపాలు, సప్తాహ పారాయణం, గోపూజ, 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శ్రీమద్భాగవత సంపూర్ణ హవనం, శ్రీమద్భా గవత పారాయణం నిర్వహించనున్నారు. అలాగే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.30 వరకు నిత్య పూర్ణాహుతి, మంగళ శాసనం, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం 5గంటల నుంచి 8 గంటల వరకు శ్రీమద్భాగవతం సప్తాహ ప్రవచనం చేయనున్నారు. అలాగే రాత్రి 8 గంటల నుంచి 8.30 వరకు మంగ ళశాసనం తీర్థ ప్రసాద వినియోగం చేయనున్నారు. ఈ కార్య క్రమాల్లో దేవస్థానం ఈవో కె.ప్రభాకర్ శ్రీనివాస్, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, వేద పండితులు పొత్తూరి కామేశ్వరశర్మ, ముఖ్య అర్చకులు కోటి శ్రీమన్నారాయణ చార్యులు, అమరవాది మురళీకృష్ణమా చార్యులు, అమరవాది శ్రీనివాసరామానుజం, అర్చకులు సౌమిత్రిశ్రీనివాసచార్యులు, బాగ వత్ ప్రవచనం కేవీఎల్‌ఎన్ అప్పలా చార్యులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం భద్రాచలం డివిజన్ ఉపాధ్యా క్షులు ఏ.శ్రీని వాసరెడ్డి, దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాలేరు పాతకాల్వ ట్రయల్ రన్ సక్సెస్

కూసుమంచి: పాలేరు పాతకాల్వ ఆధునికీకరణ పనులు పూర్తికావడంతో శనివారం చేపట్టిన ట్రయల్ రన్ విజయవంతం అయింది. ఇటీవల పాతకాల్వకు రు.70కోట్ల వ్యయంతో పాత కాల్వలను ఆధునికీకరించిన విషయం తెలిసిందే. గత అసెంబ్లీ ఎన్నికల తరుణంలో పాలేరునుంచి బరిలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాత కాలవ పనులు పూర్తిచేసి చివరి భూములకు నీరు పారిస్తానని ఇచ్చిన హామీ నెరవేరింది. 70రోజుల్లోనే 70కోట్లతో చేపట్టిన ఆధునికీకరణ పనులు పూర్తికావడంతో పాలేరు జలాశయం నుంచి పాత కాల్వకు అధికారులు, టీఆర్‌ఎస్ నేతలు కృష్ణమ్మకు పూజలు చేసి నీటిని విడుదల చేశారు. సాగర్ ఎస్‌ఈ సాయిబాబా, కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు టీఆర్‌ఎస్ నాయకులు పూజలు నిర్వహించారు.







ఎడమ చేతి వాటం ఉన్న వారి చేతలన్నీ హృదయపూర్వకంగా ఉంటాయట. వాళ్లు ఏ పని చేసినా గుండె నిండుగా చేస్తారట. వాళ్ల చేయి హృదయానికి దగ్గరగా ఉండటమే దీనికి కారణమట. ఎడమచేతి వాటం ఉన్న వాళ్లు ఎన్నో చోట్ల తమదైన ప్రత్యేకత చాటుకుంటారు. పైగా వాళ్లలో తెలివితేటలు కూడా ఎక్కువేనట. క్రికెట్‌లో ఎడమచేతి బ్యాట్స్‌మెన్ బ్యాటింగ్ ఎంతో సొగసుగా ఉంటుంది. డిగో మారడోనా ఎడమచేయి అడ్డం పట్టడంతో అయిన గోల్‌ను 'దేవుడి హస్తం'గా అభివర్ణించారు సాకర్ అభిమానులు. నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం...

- ఖమ్మం కల్చరల్

కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్..!


మన రోజువారీ పనుల్లో చేతుల పాత్ర ఎంతో కీలకం. ఈ విషయంలో కుడి చేతినే మంగళప్రదంగా భావిస్తుంటారు. ప్రధానం గా డబ్బు, బంగారం మొదలైన ముఖ్యమైన వస్తువులను ఇతరులకు ఇచ్చేటప్పుడు పొరపాటున ఎడమ చేతిని ఉపయోగించినా పెద్దలు మందలించడం మనము చూస్తుం టాం. రాత విషయానికి వస్తే.. అక్షరాభ్యాసం నాడే గురువులు చిన్నారి కుడిచేతిని పట్టుకుని అక్షరాలను దిద్దిస్తుంటారు. ఇలాంటి ప్రత్యేకత కుడి చేతికే ఉన్నప్పటికీ ఇటీవల ఎడమ చేతివాటం వాళ్లకూ ప్రత్యేకత వచ్చింది. కొంతమందైతే కుడిచేతి వారి కంటే అందమైన చేతి రాతతో ఆకట్టుకుంటున్నారు. ఎడమ చేతి వారు నాయకులుగా, క్రీడాకారులుగా, కళాకారులుగా, సంగీత విద్వాంసులుగా.. మరెన్నో ఇతర రంగాల్లో రాణించిన దృష్టాంతాలున్నాయి.

● తప్పని తిప్పలు..

కుడి చేతి వాటం ఉన్నవారి సంఖ్య ఎక్కువ కావడంతో ఉపకరణాలన్నీ కుడిచేతి వాటం ఉన్న వారికి అనుకూలంగా తయారు చేస్తుంటారు. దాంతో ఎడమచేతి వాటం ఉన్న వారికి అవి అంతగా అనుగుణంగా లేక వారు పనిచేసే చోట ప్రమాదాలకు గురయ్యే అవకాశాలెక్కువ. అంతెందుకు.. మన టైలర్లు కుట్టినప్పుడు బటన్స్ పెట్టడం,జేబును కుట్టడం కూడా కుడిచేతి వాటం వారికి అనుగుణంగానే చేస్తారు. ఇలాంటి సమయాల్లో ఎడమచేతి వాటం వారు కాస్తా ఇబ్బందులకు లోనవుతుంటారు. ఈ కారణంగానే ఎడమచేతి వాటం పిల్లలు కుడిచేతి వాటం ఉన్న వారికి అనుగుణంగా తయారయ్యే వస్తువులనే ఉపయోగించాల్సి రావడంతో వారి వికాసం కాస్తా ఆలస్యం కావడం, అరుదుగా కొందరిలో ఆటిజమ్, స్కిజోఫ్రీనియా వంటి జబ్బులకు గురి కావడం జరుగుతుంది.

● చేతివాటం సరే.. మరి కాలివాటమో..

మనది ఎడమచేతి వాటమా లేక కుడి చేతి వాటమా అన్నది చాలా సులభంగా తెలిసిపోతుంది. మరి ఎడమకాలి వాటమా, కుడి కాలి వాటమా తెలియడం ఎలా? సాధారణంగా కుడిచేతి వాటం ఉన్న వారిలో కేడికాలి వాటమే ఎక్కువగా ఉంటుంది. అంటే వాళ్లు తన్నాల్సివచ్చినా లేదా వాహనం కిక్ కొట్టాల్సి వచ్చినా కుడి కాలినే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అలాగే కుడిచేతి వాటం ఉన్న వారిలో కన్ను కూడా కుడి కన్ను వాటమే ఎక్కువగా ఉంటుంది. అంటే టెలిస్కోప్ వంటి వాటిలో చూడాల్సి వచ్చినా, ఏదైనా ఆయుధాన్ని పట్టుకుని గురి చూడాల్సి వచ్చినా కుడిచేతి వాటం ఉన్నవారు అసంకల్పితంగా కుడి కన్నునే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అలాగే కుడిచేతి వాటం ఉన్న వారిలో రుచిచూడటం , వాసన చూడటం, వినడం, అన్నీ కుడివైపు భాగాలతోనే సౌకర్యవంతంగా చేస్తారు.



● వామహస్త ప్రముఖులు...

ప్రపంచ విజేత అలెగ్జాండర్, జూలియస్‌సీజర్, ప్రఖ్యాత చిత్రకారుడు లియోనార్డో డావిన్సీ, మైకెలాంజిలో, భౌతిక శాస్త్రవేత్త న్యూటన్, ఫ్రాన్స్ పాలకుడు నెపోలియన్ బోనపార్టే, సంగీతకారుడు బీథోవెన్, క్వీన్ విక్టోరియా, ప్రఖ్యాత నటుడు చార్లీచాప్లిన్, బిల్‌గేట్స్, బరాక్ ఒబామా, బిల్ క్లింటన్, బిగ్-బి అమితాబ్, క్రికెట్ ప్లేయర్ సచిన్ టెండూల్కర్, గంగూలీ, సంయుక్త తెలుగు రాష్ట్ర మాజీ గవర్నర్ సి. రంగరాజన్, అలనాటి సినీతారలు సావిత్రి, సూర్యకాంతం ఎడమ చేతి వాటం ఉన్నవాళ్లే. అన్న నందమూరి తారక రామారావు ఎడమ చేతినే ఉపయోగించేవారు.

● ఇలా మొదలైంది...

1990లో బ్రిటన్‌లో ఎడమ చేతి వాటం కలవారితో ఒక క్లబ్‌ను ఏర్పాటు చేశారు. సభ్యులకు అవగాహన కల్పించేందుకు, వీరి కోసం ప్రత్యేకంగా తయారు చేయాల్సిన వస్తువుల గురించి తయారీదారులకు అవగాహన కల్పించే ఉద్దేశముతో ఈ క్లబ్ ఏర్పాటు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా గల సభ్యులతో బలోపేతం అయింది. ఎడం చేతి వాటస్తులకు సంబంధించి అన్ని రకాల సలహాలిచ్చే కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మొదటిసారిగా 1992 ఆగస్టు 13న లెఫ్ట్ హ్యాండర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ' అంతర్జాతీయ లెఫ్ట్ హ్యాండర్స్ డే'ను జరుపుకోవడం ఆరంభించారు. ఏటే టా ఎడంచేతి వాటస్తుల వార్షికోత్సవం జరుపుకుంటూ ప్రయోజనాలు, లోపాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రపంచ వ్యాప్తంగా గల లెఫ్ట్ హ్యాండర్లు ఈ అంతర్జాతీయ దినాన్ని నిర్వహిస్తున్నారు.

నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే

ఎలా వస్తుంది..?

మెదడులో రెండు అర్ధభాగాలుంటాయి. దేహంలోని కుడివైపున ఉండే అవయవాల కదలికలను మెదడులోని ఎడమ అర్ధభాగం నియంత్రిస్తుంది. అదే ఎడమ వైపున ఉండే శరీర భాగాలన్నింటినీ కుడి అర్ధభాగం నియంత్రిస్తుంది. అంటే మెదడులోని కుడి అర్ధభాగం బలంగా ఉంటే వాళ్లకు ఎడమ చేతి వాటం వస్తుందన్నమాట. మెదడులని ఏ భాగం బలంగా మారి, అది కుడి చేతి వాటం వస్తుందా, లేక ఎడమచేతి వాటం అలవడుతుందా అనేది బిడ్డలోని జన్యువులపైన ఆధారపడి ఉంటుంది. ఒకరికి ఏ చేతి వాటం వస్తుందనేది చాలా వరకు అమ్మతరపు వారి జన్యువులపైనే ఆధారపడి ఉంటుంది. ఎడమచేతి వాటం వచ్చిన వారిలో కొన్ని ముఖ్యమైన పనులు (అన్నం తినడం, రాయడం) కుడిచేత్తోనే చేసేలా అలవాటు చేస్తారు కాబట్టి, వీళ్ల రెండు చేతులతోనూ చాలా వరకు అన్ని రకాల పనులు చేయగల సామర్థ్యం కలిగి ఉంటారు.



చాలా వేగంగా రాయగలను..

బాంధవి, ప్రైవేటు టీచర్

ఎడమచేత్తో చాలా వేగంగా రాయగలను. కుడి చేత్తో రాయడం కష్టంగా ఉంటుంది. కొన్ని పనుల్ని మాత్రం ఎడమ చేత్తోనే చేస్తా. మా మామయ్య, నా చిన్న కుమారుడు కూడా ఎడమ చేత్తోనే రాస్తారు.



పనులన్నీ ఎడమ చేత్తోనే..

పద్మావతి, గృహిణి


రాయడమే కాదు. ఇంటి పనులను అన్నింటిని కూడా ఎడమ చేత్తోనే చేస్తాను. కుడి చేతితో పనులు చేయలేను. మా అమ్మ కూడా ఎడమ చేత్తోనే పనులు చేస్తుంది. మా చిన్న అల్లుడు కూడా నాలాగే ఎడమ చేత్తో రాస్తాడు.



ఇబ్బంది ఉండదు..

గ్రీష్మ, 9వ తరగతి

ఎడమ చేతి రాత చాలా బాగుంటుంది. ఇలా రాయడం ఇబ్బందిగా ఏమీ అనిపించదు. కుడి చేత్తో రాయడం స్పీడుగా రాదు. చిన్నప్పటి నుంచీ అలవాటు లేదు. పనులు చేసేటప్పుడు కూడా ఎడమ చెయ్యి ముందుకు వస్తుంది.



అలవాటైపోయింది..

కాసం నిఖిత, బీటెక్, ద్వితీయసంవత్సరం

చిన్ననాటి నుంచి ఎడమ చేత్తో రాయడం అలవాటు అయిపోయింది. ఇంట్లో అందరూ తిట్టేవారు. చేతిపై కూడా కొట్టారు. అయినా.. మారలేదు. పనులను కూడా ఎడమ చేత్తోనే చేస్తాను. లెఫ్ట్ హ్యాండ్ రైటింగ్ తేలిగ్గా ఉంటుంది. కుడి చేత్తో రాయలేను.





రైటింగ్ తేలిగ్గా..

రోహన్ పటేల్, 10వ తరగతి

ఎడమ చేత్తో రాయడం ఎంతో తేలికగా ఉంటుంది. ఎడమ చేత్తో రాస్తున్న ఫీలింగ్ అన్నది ఉండదు. కుడి చేతితో రాయడం ఇబ్బందిగా ఉంటుంది. ఇక, మిగిలిన పనులు కూడా ఎక్కువగా ఎడమ చేత్తోనే చేస్తాను.

- తల్లిదండ్రులు, బిడ్డలకు మధ్య సప్తసముద్రాల దూరం
- ఉపాధి పేరుతో ఇతర ప్రాంతాల్లో 'శాశ్వత నివాసం'
- అంతకంతకూ పెరుగుతున్న 'అగాథం'
- తీరని ఆవేదనలో అమ్మానాన్నలు



ఎప్పుడొస్తావు బిడ్డా..?!

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

తల్లిదండ్రులకు పిల్లలే ఊపిరి. వారి జీవితం కోసం వీరి జీవితాన్ని త్యాగం చేస్తారు. అయితే.. అందులోనూ ఆనందాన్ని అనుభవిస్తారు. తమ పిల్లల సంతోషాన్నే తమ సంతోషంగా, వారి ఎదుగుదలనే తమ ఎదుగుదలగా భావిస్తారు. కానీ.. పిల్లలు పెద్దవారై బతుకు పోరాటంలో దిగుతూ.. ఉపాధి, ఉద్యోగం అంటూ దేశ, విదేశాలకు వెళ్తున్నారు. అయితే.. తమ పిల్లలు జీవితంలో విజయం సాధించారని ఆనందపడాలో, అందరూ ఉన్నా ఎవరూ లేని ఒంటరి జీవితం గడపాల్సి వస్తుందని బాధపడాలో అర్థంకాని స్థితిలో పడిపోతున్న తల్లిదండ్రులు ఎందరో..!

పిల్లలే జీవితం..

పిల్లలు పెద్ద చదువులు చదవాలి, ఉన్నత స్థానంలో స్థిరపడాలి, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. అప్పు చేసి మరీ శక్తికి మించి చదివిస్తారు. రెక్కలు ముక్కలు చేసుకుని వారి ఉన్నతికి పాటుపడతారు. అంతా సవ్యంగా జరిగి, వారు ఉన్నతస్థితిలో స్థిరపడి రెక్కలు వచ్చిన పక్షిలా ఎగిరిపోయాక ఒంటరితనం అనే అగాథం కళ్లముందు కదలాడుతుంటే.. కన్నీటిపర్యంతమవుతుంటారు. పిల్లల ఉన్నతిని కోరుకోవడం తల్లిదండ్రుల తప్పుకాదు.. ఉన్నతస్థాయిలో స్థిరపడాలనే పిల్లల కోరికా తప్పుకాదు. అయితే.. మధ్యలో నిర్వహించాల్సిన సామాజిక బాధ్యత మరుగున పడుతుండగా.. వారి మధ్య ప్రేమానురాగాలు కనుమరుగవడమే పెద్ద సమస్య.

బాల్యంలోనే పునాది..

'మంచి నడవడిక కలిగిన పిల్లలు ఎంత దూరంలో ఉన్నా తల్లిదండ్రులకు కొండంత భరోసా' అంటారు మానసిక నిపుణులు. ఈ నడవడిక ఎలా వస్తుంది..? అంటే ఇంటి వాతావరణమే ముఖ్యమంటున్నారు. విలువలకు బాల్యంలోనే పునాదులు వేసి స్థిరపరిస్తే మంచి వ్యక్తిత్వం ఉన్న వారిగా పిల్లలు రూపుదిద్దుకుంటారు. బాల్యం నుంచి పెరిగిన ఇంటి వాతావరణం జీవితాలపై ఎటువంటి ప్రభావం చూపిస్తుందో ఎన్నో సందర్భాల్లో రుజువైంది. తల్లిదండ్రులు పిల్లల్ని పెంచిన తీరు. వారిలో పెంపొందించిన నైతిక విలువలు, ఇంటి వాతావరణం ఇలా ఎన్నో అంశాల ప్రభావం పిల్లల మంచి, చెడు ప్రవర్తనపై ఉంటుంది. నడవడిక అలవడేందుకు ఇవే దోహదపడతాయి.

పెంపకమే ప్రధానం..

తల్లిదండ్రుల పెంపకమే పిల్లల్లో ప్రేమానురాగాలకు మూలం. పెంపకం సమయంలో నేర్చే విలువలు ఎంత దూరం వెళ్లినా వెంట ఉంటాయి. దీంతో తరచూ తల్లిదండ్రులతో అన్నీ షేర్ చేసుకోవడం, వారి సాదకబాధలు తెలుసుకోవడం, అవసరం మేరకు స్పందించేలా చేస్తాయి. అయితే.. నేటి తరంలో ఆ విలువలు క్రమంగా మంటగలిసిపోతున్నాయి. ప్రేమానుబంధాలు భారంగా మారిపోతున్నాయి. పలానా పనిచేస్తే నాకేంటి..? అన్న ధోరణి పిల్లల్లో పెరిగిపోతోంది.

క్రమ క్రమంగా..

పిల్లలు ఉన్నత స్థితిలో స్థిరపడాలనే తల్లిదండ్రులు కోరుకుంటారు. విద్య, ఉపాధి కోసం దూరం వెళ్లాల్సి వస్తే అది కన్నవారిని కొంతకాలం పాటు కుదురుగా ఉండనీయదు. మానసిక సంఘర్షణలోకి నెడుతుంది. అయినా బిడ్డ ఉన్నతి కోసం భరిస్తారు. విద్యకోసం వెళ్లిన పిల్లలు ఉద్యోగం పేరుతో అక్కడే స్థిరపడిపోతే జీర్ణించుకోవడానికి తల్లిదండ్రులకు మరికొంతకాలం పడుతుంది. ఉద్యోగం మాయలో తమని మర్చిపోతున్నాడన్న అభిప్రాయం కలిగాక సంఘర్షణ ఎక్కువవుతుంది.

ఒంటరి ఆలోచనలు..

తమ సంతానం అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, సింగపూర్, మలేషియా, వంటి సూదూర ప్రాంతాల్లో స్థిరపడిన కుటుంబాలు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో వేల సంఖ్యలోనే ఉన్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో స్థిరపడినవారు లెక్కకు మించి ఉన్నారు. ఆయా కుటుంబాలను అనునిత్యం ఒంటరి ఆలోచనలు చుట్టుముడుతుంటాయి. పురుషుల కంటే స్త్రీలలో ఈ వేదన మరీ ఎక్కువ.

ఇలా చేయండి..

ఒంటరితనం అనిపిస్తే మనకు తెలియకుండానే ఒత్తిడికి గురవుతాం. కాళ్ల, కీళ్ల, నడుంనొప్పులు, బీపీ, షుగర్ వంటి సమస్యలతో సతమతమవుతాం. దీన్ని ఒత్తిడిగా గుర్తించకుండా సాధారణ వైద్యుడిని సంప్రదించి మందులు వాడేస్తారు. ఫలితం కనిపించదు. ఇది పెరిగి, తలనొప్పితో బాధపడడం, నిద్రలేమి, చికాకు, షార్ట్‌టెంపర్, ప్రతీ చిన్న విషయానికి కోపగించుకోవడం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తుంటాయి. ఈ సమస్యల నుంచి బయటపడాలంటే పాజిటివ్ థింకింగ్ అలవర్చుకోవాలి. దినచర్యలో మార్పు, మంచి ఆహారం తీసుకోవడం వంటివి చేయాలి. అయినా.. సాధ్యం కాకుంటే మానసిక నిపుణులను సంప్రందించాలి.

వ్యాపకం పెట్టుకోవాలి..


ఒత్తిడి నుంచి బయటపడాలంటే ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవాలి. నిత్యం ఏదో ఒక పనిచేస్తుండటం వల్ల మనసు పలు విధాలుగా ఆలోచించడం మానేస్తుంది. మనకు తెలియకుండానే సమయం గడిచిపోతుంది. ఏదో ఒక వ్యాపకంతో బిజీగా ఉంటే ఆరోగ్యంగా కూడా ఉంటారు.

టెక్నాలజీతో కొంత మేలు..

సమాచార, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు దూరాన్ని దగ్గరగా మార్చాయి. సామాజిక మాధ్యమాలు, సెల్‌ఫోన్లు, వీడియోకాలింగ్, వంటి సదుపాయాలు అందుబాటులోకి వచ్చాక పిల్లలు అమెరికా వంటి సుదూర ప్రాంతాల్లో ఉన్నా రోజూ మాట్లాడి దగ్గరగా ఉన్న అనుభూతిని పొందగలుగుతారు. వీడియో ఫొటోల ద్వారా ఆనందాన్ని పొందగలుగుతున్నారు. అయితే.. ఇవన్నీ తాత్కాలిక సంతోషాన్నిచ్చేవే. కన్నవారు, పిల్లల మధ్య ఎప్పటికీ ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే మాత్రం.. బాల్యంలోనే పునాది పడాలంటారు నిపుణులు.

చూడాలనిపిస్తే వెళ్లొస్తున్నాం..

దొడ్డపనేని వెంకటేశ్వరరావు, బేబి, గుబ్బగుర్తి



మా కొడుకు, అల్లుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. వారు ఉద్యోగాలు చేయడం వల్ల మాకు ఆర్థిక ఇబ్బందులు లేకుండాపోయాయి. కుటుంబ ఖర్చుల నిమిత్తం నెలవారీ నగదు పంపిస్తున్నారు. అయితే.. వారు రావడానికి ఇబ్బంది అవుతుంది కాబట్టి.. మేమే విజిటింగ్ వీసాలపై వెళ్లొస్తున్నాం.

స్కైప్‌లో చూసి సంతోషపడుతున్నాం..

ఎన్.సత్యనారాయణరావు, ఉదయశ్రీ, చంద్రుగొండ



మా కుమారుడు పవన్ కుమార్, కుమార్తె ప్రణీత అమెరికాలో సాఫ్ట్‌వేర్ విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. పిల్లలు దూరంగా ఉన్నప్పటికీ.. మా పేరు ప్రతిష్ఠలు పెంచారు. వారు మా దగ్గరలేకపోవడం కాస్త ఇబ్బందిగానే ఉన్నప్పటికీ.. స్కైప్ ద్వారా నిత్యం మాట్లాడుకుంటున్నాం.

ఆనందమే కానీ..

దారా విష్ణుమోహన్ రావు, తల్లాడ



మాకు ఇద్దరు కుమారులు. మా పెద్దబ్బాయి కిషోర్, చిన్నబ్బాయి కిరణ్ ఇద్దరూ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. ఇది మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆర్థిక పరమైన విషయాల్లో వారి తోడ్పాటు ఎంతో ఉంది. ఇది చాలా సంతోషంగానే ఉన్నా.. వారు పక్కన లేకుంటే కొంత ఇబ్బందిగానే ఉంటుంది.


పక్కనుంటే బాగుండనిపిస్తుంది..

ఐలూరి వెంకటకోటారెడ్డి, కుర్నవల్లి, తల్లాడ



మా ఏకైక కుమారుడు పుల్లారెడ్డి కాలిఫోర్నియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. తన ఆదాయంలో కొంత భాగాన్ని జన్మభూమి కుర్నవల్లి అభివృద్ధికి వెచ్చిస్తున్నాడు. ఇది మాకు ఎంతో గర్వకారణం. అంతా బాగానే ఉంది. అయితే.. కొడుకు పక్కనే ఉంటే ఇంకా బాగుండునని అనిపిస్తుంది.

అవయవ దానంతో ప్రాణదానం



- ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

అవయవదానంతో మనం మరణించినా మన కళ్లు లోకాన్ని చూస్తాయి. హృదయం స్పందిస్తుంది. సమాజంలో జీవిస్తూనే ఉంటాం. మన ప్రాణం పోయినా.. మరో మనిషికి ప్రాణం పోయగలం. ఒక దీపం మరో కొన్ని దీపాలను వెలిగించినట్లుగానే... ఓ మనిషి చేసే అవయవదానంతో మరో ఎనిమిది మందికి జీవితాన్ని ఇవ్వవచ్చు. నేత్రదానం, శరీరదానం, ఇప్పుడు అవయవ దానం.. వైద్యరంగంలో మనిషి జీవితాన్ని మరింత పొడిగించడానికి ఉపయోగపడుతున్నాయి.. నేడు అవయవదాన దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

ప్రతీ పనిని, అంశాన్ని వ్యాపార ధృక్పథంతో చూస్తున్న నేటి సమాజంలో... అంతరించిపోతున్న మానవత విలువలకు... అవయవదానం జీవంపోస్తోంది. మానవుడే దానవుడుగా మారుతూ.. ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి ఊపిరి పోస్తున్నాడు. వైద్యరంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులకు తోడు... మరొకరికి ప్రాణదానం చేయాలన్న కాంక్ష మరణానికి చేరువవుతున్న వారికి వరంలా మారుతోంది. ఒక్క రక్తదానమే కాదు... అవయవదానం విషయంలోనూ ఇటీవల కాస్త అవగాహన పెరిగిందనే.. చెప్పాలి. కానీ విదేశాల్లో 70శాతం మంది అవయవదాతలు ఉంటే మన దేశంలో మాత్రం చాలా తక్కువగా ఉన్నారు. అందుకు కారణం... సరైన అవగాహన లేకపోవడం, అపోహలు కలిగిఉండటమే.

● అయవదానం గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఏటా ఆగస్టు ఆరోతేదీన అవయవదాన దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఆధునిక వైద్య విధానం అభివృద్ధి చెందడంతో.. రోగులకు అవయవ మార్పిడి సాధ్యమైంది. మూత్రపిండాలు, కాలేయం, గుండె, గుండెకవాటాలు, ఊపిరితిత్తులు, క్లోమగ్రంథి, కళ్లు, చర్మం మార్పిడికి ఉపయోగపడే శరీరభాగాలు. మరణానంతరం శరీర భాగాలను దానమివ్వచ్చు. 10 మందికి పనికి వచ్చే అవయవాలు సేకరించవచ్చు.

● ఈ అవయవదానానికి పదేళ్ల వయస్సు నుంచి 90ఏళ్ల వయస్సు వారెవరైనా అర్హులే. ప్రమాదం వల్ల కానీ, నివారణ లేని వ్యాధి వల్ల కానీ, ఒక వ్యక్తి కోమా స్థితిలోకి చేరుకుంటే ఆక్సిజన్ ద్వారా గుండె పనిచేస్తుంది. రక్త ప్రసరణ జరుగుతున్నా.. మళ్లీ స్పృహలోకి రాలేని వ్యక్తిని బ్రెయిన్ డెడ్ అంటారు. ఈ స్థితిలోని వ్యక్తుల మెదడు నుంచి శరీరంలోని ఇతర భాగాలకు సంకేతాలు అందవు. ఇలాంటి స్థితికి చేరుకున్న తర్వాత అవయవాలు పనిచేయడం మానేస్తాయి. బ్రెయిన్ డెడ్ స్థితి రాగానే వైద్యులు గుర్తించి అధిక ఒత్తిడితో ఆక్సిజన్‌ను శరీరంలోకి పంపుతారు. అలా ఆ వ్యక్తి మరణించినా, అవయవాలు పనిచేస్తున్న స్థితిలో ఉంచడం వల్ల వాటిని వేరు చేసి ఇతరులకు అమర్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రస్తుతం కళ్లు, కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఎముక మజ్జ, ఊపిరితిత్తుల మార్పిడి జరుగుతున్నాయి.

● అవయవదానంతో గుండె మార్పిడి చికిత్స ప్రపంచంలో తొలిసారిగా 1967 డిసెంబర్ 3న క్రిస్టియాన్ బర్నార్డ్ నిర్వహిచారు. ఇండియాలో తొలిసారిగా 1994లో ఢిల్లీ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు గుండెమార్పిడి చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. గత 43యేళ్లుగా భారతదేశంలో వందకు పైగా గుండెమార్పిడి ఆపరేషన్లు నిర్వహించారు. ఈ విషయంలో తమిళనాడు దేశంలో అన్నింటికన్నా ముందంజలో ఉంది. మన దేశంలో ఏడాదికి సుమారుగా లక్ష బ్రెయిన్ డెడ్ కేసులు నమోదవుతుంటే గత ఏడాది కేవలం 200మంది మాత్రమే అవయవాలను దానం చేశారు. అంటే పది లక్షల మందిలో కేవలం 0.16 మందికి మాత్రమే త మ అవయవాలు దానం చేస్తున్నారు.

నేడు అవయవదాన దినోత్సవం

● రక్తదానం, నేత్రదానం మాదిరిగానే ఇప్పుడు అవయవదానంపై అవగాహన పెరుగుతోంది. సామాన్యుల దగ్గర నుంచి సినీ తారలు, కవులు, కళాకారులు, రాజకీయ ప్రముఖులు ఇలా అన్నివర్గాల్లో అవయవదానంపై సానుకూల దృక్పందం ఏర్పడుతోంది.

● ప్రపంచంలో రోజూ వందలాదిమంది ఈ దానంతో కొత్తజీవితాన్ని పొందుతున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి: ఎంపీడీవో

జూలూరుపాడు: మాచినేనిపేటతండా, కొమ్ముగూడెం, కరివారిగూడెం పంచాయతీల్లో నెలాఖరుకు లబ్దిదారులు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని ఎంపీడీవో బి.భారతి కోరారు. స్వచ్ఛ వారోత్సవాల్లో భాగంగా శనివారం కొమ్ముగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లు నిర్మించుకోని లబ్దిదారుల ఇళ్లకు వెళ్ళి నిర్మాణాలను ప్రారంభించాలని కోరారు. మూడు పంచాయతీలను ఈ నెలాఖరుకు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా తీర్చి దిద్దేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో ఎస్‌కె.జమీర్‌పాషా, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు, శంకర్, ఈజీఎస్ సిబ్బంది శాంతీలాల్, రమేష్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

త్రివేణిపాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

పాల్వంచ టౌన్: పట్టణ దమ్మపేట సెంటరులోని త్రివేణి పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలతో అలంకరించి కృష్ణుడి పాదముద్రలను ఏర్పాటు చేశారు. చిన్నారులు, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపీక వేషధారణలతో అలరించారు. ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరేంద్రచౌదరి, సీఆర్‌వో మురళీ కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీఎన్. రమేష్, కిడ్స్ ఇంచార్జ్ సునిత శ్రీ, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోదండరాం అరెస్టును నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం

● టీజేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమం ● ప్రభుత్వంపై వక్తల విమర్శలు

కొత్తగూడెం టౌన్: టీజేఏసీ ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహిస్తున్న యాత్రకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన ప్రొఫెసర్ కోదండరామ్, ప్రజాసంఘాల నాయకు ల పై దాడులు చేసిన అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీజేఏసీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. కోదండరాం అరెస్టు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. పాలకులకు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాటల గారడీలతో కుటుంబసభ్యులతో పాలన సాగిస్తున్నారన్నారు. పాలనలోని తప్పులు యాత్ర ద్వార బట్టబయలు అవుతాయనే భయంతో ప్రజలపక్షాన నిలబడిన గొంతులను నొక్కాలని చూస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఐక్యంగా నిలబడాలన్నారు. ఐక్యతే బలమ న్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా టీజేసీ చైర్మన్ మల్లెల రామనాథం, జేఏసీ నాయకులు పంపన శివప్రసాద్, వల్లల భరత్; క్రాంతి, సీపీఎం నాయకులు రమేష్, నగేష్, జలాల్, కృష్ణయ్య, కేహెచ్. ప్రసాద్, టీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చార్వాక, బీఎస్పీ నాయకులు జంపన్న, ఏఐఎస్ఎఫ్ ఉప్పుశెట్టి రాహుల్, ఉపేందర్, యువజన జేఏసీ శివ చరణ్‌తేజ, క్రాంతి, నవీన్, ప్రవీణ్, సందీప్ చౌదరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైద్యులు

రుబెల్లా వేక్సిన్ పోస్టర్ల ఆవిష్కరణ

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: పిల్లలకు తట్టు, రుబెల్లా టీకాను తప్పని సరిగా వేయించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వి. విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం ఐఎంఎ హాలులో తట్టు, రుబిల్లా టీకా కార్యక్రమం సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు, బాధ్యతాయుతంగా టీకాను తప్పనిసరిగా పిల్లలకు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి డాక్టర్ సుధీర్‌సోనీ, చైల్డ్ హెల్త్ ఇమ్యూనైజేషన్ అధికారి భాస్కర్‌రావు, ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ పోటు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

కొత్తగూడెంటౌన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 82వ ఆవిర్భావ వేడుకలు కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ ఆవిష్కరించారు. అనంతరం జరిగినసభలో ఆయన మాట్లాడారు. 1936 ఆగస్టు 12న లక్నో నగరంలో బెనారస్ యూనివర్శిటీలో ప్రేమ్ నారాయణ భార్గవ్ మిత్రులతో కలిసి ఏఐఎస్ఎఫ్‌ను స్థాపించారన్నారు. చదువుతూ పోరాడు.... చదువుకై పోరాడు అనే నినాదంతో నాటి నుంచి నేటి వరకు పోరాటాలు కొనసాగిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్న ఘన చరిత్ర ఉందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో పది, రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పారిపర్తి రాజు, షేక్ ఫహీం ఖాన్, జర్పుల ఉపేందర్, శివ, హతీరాం, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ స్థాపనకు ఉద్యమించాలి:ఏఐఎస్ఎఫ్

జూలూరుపాడు: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ను ఆదర్శంగా తీసుకొని సమ సమాజ స్థాపనకోసం విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్‌పాషా పిలుపునిచ్చారు. జూలూరుపాడు ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ వేడుకలు నివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్య కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నది ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సీహెచ్.సతీష్, ఆర్.రాంబాబు, బి.మధు, రవి, రమేష్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉప్పుశెట్టి రాహుల్

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: నేనే రాజు.. నేనే మంత్రి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
ఆదివారం డ్యూటీ డాక్టర్
రామ్‌కుమార్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 12న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 19న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)		క్యాబేజీ	30
టమోట	50	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	32
పచ్చిమిర్చి	50	గోరుచిక్కుళ్లు	30
వంకాయ	40	చామగడ్డ	50
బెండకాయ	40	అలుగడ్డ	20
కాకరకాయ	40	క్యారెట్	80
బోడకాకర	180	తెల్లవంకాయ	30
బీరకాయ	30	తోటకూర	4
దొండకాయ	15	కొత్తిమీర	20
చిక్కుళ్ళు	40	చుక్కకూర	3
దోసకాయ	20	బచ్చలకూర	3
సొరకాయ	12		

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అరుణ

రూరల్‌స్టేషన్‌ను కొనసాగించాలి

●ఎంపీపీ భూక్య అరుణ

పాల్వంచ టౌన్: పట్టణంలోని రూరల్ పోలీస్‌స్టేషన్‌ను కిన్నెరసానికి తరలించకుండా ఇక్కడే కొనసాగించాలని, ఎంపీపీ భూక్య అరుణ డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌ను తరలించడం వల్ల మండలంలోని ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు పలు అవస్థలను ఎదుర్కొంటారన్నారు. ఏ సమస్య తెలియచేయాలన్న ప్రజలు 30 నుంచి 40 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే జలగం జీవోను ఉపసంహరింపచేసి, లక్ష్మిదేవిపల్లి ప్రాంతంలో మరో స్టేషన్‌ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. స్టేషన్ తరలింపు నిలుపుదల విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వై. రమణమూర్తి నాయుడు, కార్యదర్శి ధర్మపుడి ప్రసాద్,కత్తి శ్రీను, దారా కరుణాకర్ పాల్గొన్నారు.


ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నఎంపీపీ

రూ.9.56 కోట్లతో వోహెచ్‌ఆర్ నిర్మాణాలు

● ఎంపీపీ చిట్టిబాబు

జూలూరుపాడు:మిషన్ భగీరథ పథకంలో భాగంగా తాగు నీటిని సరఫరా కోసం వివిధ గ్రామాలలో వోహెచ్‌ఆర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్టు ఎంపీపీ చిట్టిబాబు తెలిపారు. బచ్చలకోయగూడెంలో నిర్మిస్తున్న ట్యాంకు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని 12 పంచాయతీల పరిధిలో నిర్మించే 44 ట్యాంకులకు ప్రభుత్వం రూ.9.56 కోట్లను కేటాయించిందన్నారు. గుండెపుడి, కాకర్ల, పాపకొల్లు పంచాయతీల పరిధిలో తొమ్మిది ట్యాంకులకు టెండర్లు పూర్తి అయ్యాయని అన్నారు. మిగిలిన వాటికి త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అర్జున్‌రావు, ఏఈ ఆశాలత, ఎంపిటీసీ పార్వతి, ఉప సర్పంచ్ ఎన్.కనకయ్య, టీఆర్ఎస్ నాయకులు చావా వెంకటరామారావు, దుద్దుకూరి నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఓ ఇంటివద్ద సంచరిస్తున్న కోతులు

సుజాతనగర్‌లో కిష్కింధకాండ

సుజాతనగర్: సుజాతనగర్‌లో కోతులు దడ పుట్టిస్తున్నాయి. సుజాతనగర్, సిరిపురంలో ఇళ్లలోకి చొరబడి సామగ్రిని చిందరవందర చేస్తున్నాయి. తినుబండారాలను ఎత్తుకెళుతున్నాయి. ఇంట్లోకి ప్రవేశించిన వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నించిన సందర్భంలో ఇంటి యజమానుల, మహిళలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల అనంతరం కొన్ని రాజకీయ పక్షాలు కోతులను ప్రత్యేక బృందాలతో పట్టించినప్పటికీ.. మళ్లీ ప్రవేశించాయి. కోతుల సంఖ్య గణనీయంగా పెరిగి పంట పొలాలపై పడి నాశనం చేస్తున్నాయి. దీంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని కోతుల బారి నుంచి రక్షించాలని కోరుతున్నారు. తాము ఎన్నోసార్లు అధికారులకు చెప్పినా స్పందన కరువైందని గ్రామస్థులు వాపోతున్నారు. కోతులను పట్టి అడవుల్లోకి వదిలే ప్రత్యేక బృందాలను పిలిపించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

స్వచ్ఛగ్రామంగా తీర్చిదిద్దుతాం: ఈవోఆర్డీ రమేష్

సుజాతనగర్: రాఘవాపురాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతామని పంచాయతీ రాజ్ ఈవోఆర్డీ రమేష్ అన్నారు. బహిరంగ మలవిసర్జన రహిత వారోత్సవాల సందర్భంగా రాఘవాపురంలో శనివారం ఆయన మాట్లాడారు. పంచాయతీలో అన్ని గృహ సముదాయాలకు మరుగుదొడ్లు నిర్మిస్తామని పంచాయతీని మలవిసర్జన రహితంగా తీర్చిదిద్ది ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో రఘుపతి, రాఘవాపురం పంచాయతీ సర్పంచ్ గరిక చిన్న వెంకట సాంబయ్య, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ దొంచరపు శ్రీనివాస్, సర్వేశ్వరరావు, నర్సింహారావు, నాగార్జున, గోపు లక్ష్మణ్‌రావు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



జూలూరుపాడు అటవీశాఖ నర్సరీలో ఏపుగా పెరిగిన మొక్కలు

విరియని హరితం



గుంతలో వదిలేసిన మొక్క

- మందకొడిగా సాగుతున్న హరితహారం
- సగానికి కూడా చేరుకోని లక్ష్యం
- అధికారుల మధ్య లోపించిన సమన్వయం

జూలూరుపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం మండలంలో నత్తనడకన సాగుతోంది. అధికారుల మధ్య సమన్వయ లోపమే ఇందుకు కారణమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మొక్కలు నాటేందుకు కొన్ని గ్రామాల్లో గుంతలు తీసి వదిలివేయడంతో లక్ష్యాన్ని సగాన్ని కూడా పూర్తి చేయలేని పరిస్థితి నెలకొంది. ఇటీవల మండలంలో ఎమ్మెల్యే మదన్‌లాల్ పర్యటించిన సందర్భంలో హరితహారం తీరుపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీశాఖ మినహా మిగిలిన శాఖల ఆధ్వర్యంలో మండలంలోని 12 పంచాయతీల పరిధిలో 3.52 లక్షల మొక్కలను నాటించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నెల గడిచినా కేవలం 1.4 లక్షల లోపు మొక్కలు మాత్రమే నాటారు. రెండో విడత హరితహారాన్ని తూతూమంత్రంగా నిర్వహించడంతో ఆనాడు జడ్పీసీఈవో మారపాక నగేష్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుండడంతో పూర్తి స్థాయిలో మొక్కలను నాటే పరిస్థితి కన్పించడం లేదని పలువురు అంటున్నారు.

ఎందుకు ఇంత నిర్లక్ష్యం : జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు సందర్శన సమయంలో మాత్రమే మొక్కలు నాటుతున్నట్లు హడావుడి చేయడం మండల అధికారులకు ఇది రివాజుగా మారింది. అన్ని వర్గాలను హరితహారంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్నా స్థానిక అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహ రించడం విమర్శలకు తావిస్తోంది. చివరకు పంపిణీ చేసినమొక్కలను నాటారో లేదో కూడా పరిశీలించే వారు కరువయ్యారు. ఇక రహదారుల వెంట నాటకుండా వదిలివేసిన మొక్కలు ఎండిపోయి కనిపిస్తున్నాయి. జూలూరుపాడు, గుండెపుడి, మాచినేనిపేట తండాలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు ఏపుగా పెరిగి, చిన్నపాటి చెట్ల స్థాయికి చేరుతున్నాయి. ఇకనైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి కార్యక్రమం వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోకపోతే సగానికి పైగా మొక్కలు నర్సరీల్లోనే పెరుగుతాయి.

లక్ష్యాన్ని చేరుకునే విధంగా చర్యలు

మూడో విడత హరితహారం నిర్దేశిత మొక్కల లక్ష్యాన్ని చేరుకునే విధంగా చర్యలు తీసుకుంటాం. రైతులు పొలాల గెట్లపై టేకు మొక్కలను నాటే విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. రైతుల వద్దకు వెళ్లి వారు మొక్కలు నాటే విధంగా చూస్తాం. పలు గ్రామాల్లో ప్రజలకు కూడా మొక్కలను పంపిణీ చేశాం.

-బి.భారతి, ఎంపీడీవో, జూలూరుపాడు

హడావిడిగా నరికి పడేశారు

కొత్తగూడెం క్రైం: జాతీయరహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని భావించిన అధికారులు విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న చెట్లను శనివారం హడావిడిగా నరికి పడేశారు.దీంతో పట్టణంలోని రహదారుల మీదనే నరికిన చెట్ల కొమ్మలు ఎక్కడికక్కడే పడిఉన్నాయి. ఉదయం నరికిన చెట్లను సాయంత్రం వరకు కూడా ఎవరూ కనీసం రోడ్డుకు కాస్తంత దూరంలో కూడా వేయకపోవడంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



ట్రాఫిక్‌లో ఇరుక్కున్న అంబులెన్స్

కొత్తగూడెం క్రైం: కొత్తగూడెం ముర్రేడు బ్రిడ్జిపై శనివారం సాయంత్రం ట్రాఫిక్‌లో అంబులెన్స్ ఇరుక్కుపోయింది. సుమారు అర్ధగంట పాటు అంబులెన్స్ కూడా కదలలేని పరిస్థితి ఏర్పడింది. భారీ వాహనాలు, లారీలు రావడం, ఒక్కసారిగా సినిమా థియేటర్ల నుంచి ప్రేక్షకులు బయటకు రావడంతో ఒక్కసారిగా బ్రిడ్జిపై రద్దీ పెరిగింది. కొందరు యువకులు బాధ్యత తీసుకుని ముందుగా మాత్రం అంబులెన్స్ వెళ్లేలే వచ్చే.... పోయే వాహనాలను నిలుపుదల చేసి అంబులెన్స్‌కు దారిచ్చారు.



వైద్యశిబిరం విజయవంతం

జూలూరుపాడు: జూలూరుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పాపకొల్లులో శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో శిబిరాన్ని నిర్వహించి ప్రజలకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఆర్‌బీఎస్‌కె జిల్లా కో-ఆర్డినేటర్ పోటు వినోద్ పాల్గొని జ్వరబాధితుల వివరాలను తెలుసుకున్నారు. పాపకొల్లు పంచాయతీ పరిధిలోని భీమ్లాతండా, పాపకొల్లు, రాజారావుపేట తదితర గ్రామాలలో వైద్య సిబ్బంది పర్యటించి జ్వరబాధితులరక్త నమూనాలను సేకరించారు. కొంతమందికి విషజ్వరాలు ఉన్నట్లు గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు శ్రీధర్, హెల్త్ సూపర్ వైజర్ సుభద్ర, సిబ్బంది పార్వతి, కృష్ణ, రాధాకృష్ణ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు విస్తృతంగా వైద్యసేవలందించాలి

- మానస అకాడమి డైరెక్టర్ ప్రభుకుమార్
- వైద్యుడు సోమరాజుదొరకు సన్మానం

పాల్వంచ టౌన్: ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అందించే వైద్యసేవలను విస్తృత పర్చాలని మానస అకాడమి డైరెక్టర్ ప్రభుకుమార్ కోరారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జన్‌గా విధుల్లో చేరిన డాక్టర్ సోమరాజు దొరను శనివారం ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్నాళ్లుగా సర్జన్ లేక ఆపరేషన్ అవసరమైన పలువురు చాలా అవస్థలు పడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. పేదలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యసేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానస అకాడమి బాధ్యులు రాజమౌళి, సూర్యదేవర శివ ప్రసాద్, ఎస్. సురేష్, జానకీ రాం తదితరులు పాల్గొన్నారు.



సోమరాజుదొరను సన్మానిస్తున్న ప్రభుకుమార్

మునిసిపాలిటీ 'పారిశుధ్య విభాగం' సమాచారం

1. కమిషనర్ రవిబాబు(ఫిర్యాదుల కోసం) 9849905883
2. మేనేజర్ నూరల్‌నజీబ్ (ఫిర్యాదు కోసం) 7702007775
3. రవీందర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ 9666104016
4. శ్రీనివాస్ (1 నుంచి 12 వార్డులు) 9849667031
5. అంజాద్ (13 నుంచి 24 వార్డులు) 9290769614

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - ఫిదా
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - నేనే రాజు నేనే మంత్రి

ఎప్పుడిస్తారో.. ఎవరిని అడగాలో..?

● ఇందిరమ్మ బిల్లుల కోసం లబ్ధిదారుల పడిగాపులు

● ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ

ఇల్లెందురూరల్: ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజలకు ఆవాసం కల్పించేందుకు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు ఇప్పట్లో మోక్షం కలిగేటట్లు లేదు. అప్పులు చేసి నిర్మించిన గృహాలకు మోక్షం లేదు. ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడిచిన నేటికి బిల్లులు రాక లబ్ధిదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూశాఖ అధికారులు, తహసీల్దార్లు, గృహ నిర్మాణశాఖ అధికారులు ఉమ్మడిగా ఇందిరమ్మ గృహాలపై సర్వేలు చేసి అర్హులైన లబ్ధిదారులకు బిల్లులను మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న చెల్లింపుల్లో పురోగతి లేదు. ఇల్లెందు మండలంలో 1367 ఇందిరమ్మ గృహాలకు బిల్లులు రావాల్సివుండగా అందులో 610 గృహాలు పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తవ్వగా 450 గృహాలు స్లాబ్‌లెవెల్, 307 గృహాలు సన్‌సైడ్, బేస్‌మెంట్ లెవెల్ వరకు పూర్తయినట్లు అధికారులు గుర్తించారు. పూర్తయిన ఇందిరమ్మ గృహాల బిల్లుల కోసం రోజుల తరబడి ఎదురుచూసూ లబ్ధిదారులు ప్రతిరోజు తహసీల్దార్, మూసివున్న గృహనిర్మాణశాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునేవారే కరువయ్యారు. ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను రద్దుచేసి అధికారులను ఇతర శాఖలలోకి బదిలీచేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు దిక్కుదిశాన లేకుండాపోయింది. ఇల్లెందులో వున్న గృహనిర్మాణశాఖ డీఈ, ఏఈ కార్యాలయాలను ఎత్తివేయడంతో అందులో పనిచేసే అధికారులను జిల్లా హెడ్‌క్వార్టర్‌లోని ఇతర ప్రభుత్వ కార్యాలయానికి అటాచ్ చేయడంతో లబ్ధిదారుల ఇక్కట్లు అధికమయ్యాయి. రోజుల తరబడి ఇందిరమ్మ బిల్లుల కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని, తమకు సంబంధం లేదంటూ ఈసడించుకుంటున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. బిల్లుల కోసం కొత్తగూడెం వెళ్లండని, కలెక్టర్‌ను కలవండి, ఫిర్యాదు చేయండంటూ రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నట్లు ఇందిరమ్మ లబ్ధిదారులు పేర్కొంటున్నారు. తమకు జిల్లాలో ఏకార్యాలయానికి వెళ్లాలో, బిల్లులు అడగాలో తెలియక ఇందిరమ్మ లబ్ధిదారులు ఆవేదన పడుతున్నారు. నిత్యం ఇందిరమ్మ బిల్లుల కోసం మార్కెట్‌యార్డ్‌లో గతంలో వున్న పాత గృహ నిర్మాణశాఖ కార్యాలయం వద్దకు వెళ్లి లబ్ధిదారులు వెనుతిరుగుతున్నారు. కనపడ్డ ప్రతీఅధికారిని, ప్రజాప్రతినిధులను బిల్లులు ఇప్పించమంటూ మొరపెట్టుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ లబ్ధిదారుల కష్టాలను తీర్చాలని, బిల్లులను చెల్లించాలని వేడుకుంటున్నారు.

లబ్ధిదారుల సర్వే చేపడతాం:

శ్రీనివాసులు, తహసీల్దార్

ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు బిల్లుల పై ప్రభుత్వం పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో ఉమ్మడి సర్వే నిర్వహించి నివేదికను అందించాలని ఆదేశాలు జారీచేసింది. వారం రోజుల్లో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను సర్వే ద్వారా గుర్తిస్తాం. సర్వే అనంతరం లబ్ధిదారులకు నేరుగా వారి అకౌంట్‌లో బిల్లులు జమ అవుతాయి.

అప్పులు చేసి ఇల్లు కట్టా..

కొటెం లక్ష్మీ, లబ్ధిదారు

ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని సంతోషించా. ఇల్లు కట్టుకుంటే బిల్లు వస్తుందని ఆశ పడ్డా. అప్పులు చేసి ఇల్లు నిర్మించాం. మూడేళ్ళవుతున్న నేటికి చేతికి బిల్లులు అందలేదు. రెవెన్యూ అధికారులు వచ్చి సర్వేచేశారు. బిల్లు వస్తదని చెప్పారు. ఆరునెలలు దాటుతున్న బిల్లు అందలేదు.



నిర్మాణం పూర్తయినా బిల్లు అందని ఇల్లు

అవస్థలు పడుతున్నాం..

బొర్ర పార్వతి, లబ్ధిదారు

గత ప్రభుత్వం మంజూరు చేసిందని ఇళ్లు కట్టాం. బయటవారి దగ్గర అప్పులుచేసి నిర్మించిన ఇంటికి అప్పులు తీర్చలేక ఇబ్బందులుపడుతున్నాం. కూలీచేసుకొని బ్రతికే తమకు అప్పులు భారమయ్యాయి. మూడేళ్లగా బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. అయినా బిల్లులు అందలేదు.

'స్వచ్ఛ భారత్'పై పోలారంలో ర్యాలీ



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ఇల్లెందురూరల్: బహిరంగ మల విసర్జన నుంచి స్వేచ్ఛ, ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించాలని కోరుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని పోలారం పంచాయతీ పోలారం, భద్రుతండా, బొంబాయితండా గ్రామాల్లో మహిళలు సామూహిక ర్యాలీలు నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల వచ్చే అంటురోగాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కనకదుర్గ, స్థానిక సర్పంచ్ వాంకుడోత్ సరోజిని, ఐకేపీ ఏపీఎం కామిశెట్టి దుర్గారావు, ఈజీఎస్ ఏపీవో శ్రీరాణి, పంచాయతీ కార్యదర్శి మహేష్, మర్రిగూడెం సర్పంచ్ జోగకాంతారావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మీ, వాసం రాములమ్మ, సీసీ పాల్గొన్నారు.

'ప్రభుత్వానికి నియంత వైఖరి తగదు'

ఇల్లెందుటౌన్: టీఆర్ఎస్ ప్రభుత్వం టీఆర్ఎస్వీ పేరుతో గుండాలను పోషిస్తోందని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి హరీష్‌గౌడ్ ఆరోపించారు. శనివారం ఇల్లెందులో టీఆర్ఎస్వీ నాయకుల దాడులను నిరసిస్తూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించడంతో పలు ప్రాంతాల్లో ప్రభుత్వ విధానాలను నిరసిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులపై టదాడులకు పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనంత రం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మతేజ్‌వేణు, శషాంక్, నరేష్, శ్రీనివాస్, ప్రియాంక పాల్గొన్నారు.

ఎన్డీనేత పాపయ్యకు పలువురి నివాళి

ఇల్లెందురూరల్: న్యూడెమోక్రసీ నేత మూతి పాపయ్య లేకపోవడం పార్టీకి తీరని నష్టమని న్యూడెమోక్రసీ నాయకులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. శనివారం పోలారం గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన మూతిపాపయ్య అంత్యక్రియలు అశ్రునయనాలతో జరిపారు. పాపయ్య మృతదేహానికి గుమ్మడి నర్సయ్య, ఇతర పార్టీ జిల్లా, మండల నాయకులు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావం నుంచి భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం పాపయ్య చేసిన ఉద్యమాలు మరువలేనివన్నారు. ఈ అంత్యక్రియల్లో పార్టీ నాయకులు నాయిని రాజు, తుపాకుల నాగేశ్వర్‌రావు, అజ్మీర బిచ్చ, సీతారాములు, పాయం పొటయ్య, వాంకుడోత్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తీజ్ ముగింపు వేడుకలు

ఇల్లెందుటౌన్: ఇల్లెందులోని 2వ వార్డులో చేపట్టిన తీజ్ వేడుకలు ఆదివారం ముగియనున్నాయి. ఆదివారం ఎంతో ఘనంగా తీజ్ ముగింపు వేడుకలు నిర్వహించడం కోసం నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. లంబాడీల మహిళలు తన సాంప్రదాయ దుస్తులు ధరించి తీజ్ వేడుకల్లో పాల్గొననున్నారు. వేడుకల్లో సంప్రదాయ ఆటాపాటలతో అలరించనున్నారు. ఆదివారం జరిగే వేడుకలకు పెద్దఎత్తున లంబాడాలు తరలిరావాలని నిర్వాహణ కమిటీ అధ్యక్షుడు అజ్మీర రవినాయక్ కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ నాగరత్నమ్మ

ఇల్లెందురూరల్: మండలంలోని సుదిమళ్ల పంచాయతీ వివిధ గ్రామాల్లో శనివారం అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక సర్పంచ్ బీమల నాగరత్నమ్మ శంకుస్థాపనలు నిర్వహించారు. పంచాయతీలోని కొత్తూరు, సుదిమళ్ల, వేపలగడ్డ, సుభాశ్‌నగర్ ఏరియాల్లో టీఎఫ్‌సీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజియాబేగం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ. జానీ, ఎంపీటీసీలు శీలం రమేష్, బీమలగోపాల్, తాళ్ల మణెమ్మ, వార్డు సభ్యులు ఉర్వకొండ ధనుంజయ్, కుంజ, సుగుణయ్య, బీమలబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు

మునిసిపల్ చైర్‌పర్సన్ మడత రమ

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని వివిధ వార్డుల్లో నాన్‌ప్లాన్, ప్లాన్ గ్రాంట్‌ల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఇల్లెందు మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 5, 6, 17, 22, 23వ వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లెందు మునిసిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్లాన్, నాన్‌ప్లాన్ గ్రాంట్‌ల ద్వారా సుమారు రూ.50లక్షలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మెన్ బాన్సశ్రీనివాసరావు, కమిషనర్ ఎం. రవిబాబు, డీఈ బొజ్యానాయక్, కౌన్సిలర్లు విజయలక్ష్మీ, హబీబ్‌బేగ్, జానీ, బదావత్ సరోజ, బానోత్ రవినాయక్, కమల్‌కోరి, రాంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించాలి

స్వచ్ఛభారత్ ద్వారా ఇల్లెందు మునిసిపాలిటీలో సుమారు 1496 మరుగుదొడ్లు నిర్మించినట్లు మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమా, వైస్ చైర్మెన్ బాన్సశ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఇల్లెందులోని 22, 5, 6 వార్డుల్లో స్వచ్ఛభారత్ మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఇల్లెందు మునిసిపాలిటీలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి బహిరంగ మల, మూత్ర విసర్జనరహిత పట్టణంగా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. పట్టణంలో మరుగుదొడ్లు నూతనంగా కట్టినవారు పూర్తిస్థాయిగా వినియోగించాలన్నారు. బహిరంగంగా మలమూత్ర విసర్జనలు చేయడంతో పలు జబ్బులకు గురవుతున్నారన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమానికి కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. పట్టణంలో స్వచ్ఛభారత్ విజయవంతం కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.రవిబాబు, డీఈ బొజ్యానాయక్, కౌన్సిలర్లు రవినాయక్, హబీబ్‌బేగ్, జానీ, విజయలక్ష్మీ, సరోజ, కమల్‌కోరి, రాంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ మడత రమ